# తెలుగుజ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*

మా
సభ్యులందరికీ
నూతన వత్సర
శుభాకాంక్షలు



మీకందరకూ
సంక్రాంతి
శుభాకాంక్షలు.

Election & Board of Trustees Results Page 18.

TFAS
c/o Dr. R.K. JONNADA
77 Hillcrest Avenue
MORRISTOWN, NJ 07960

TO:

Non-Profit Org.
Bulk Rate
US Postage
PAID
Permit#55
SOMERSET, NJ

JANUARY 1988

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

---

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

ఆఫీసు పనిమీద విజయవాడ వెళ్ళాను. తిరుగు ప్రయాణంలో ట్రయిను గంట లేటు. కాలక్షేపానికి ఏదో పత్రిక కొని తిరగవేస్తున్నాను. రివ్వున వేసే చలిగాలికి సన్నగా వణుకు మొదలైంది. అర్ధరాత్రి వేళ....సిగరెట్ దొరుకుతుందా.... ఏమో అనుకుంటూ. పాన్ షాపు కోసం చుట్టూ చూశాను. నా ప్రక్కన బెంచీ వెనుకగా....చలికి వణుకుతూ. చాలీచాలని గుడ్డతో "అందాల్ని" కప్పుకుంటున్న అతివ. ఆమె; వర్షం వల్ల ఎటు వెళ్ళాలో తెలియక. ప్రక్కన నన్ను చూస్తూ. నేనంత తీక్షణంగా చూస్తున్నందుకు సిగ్గుపడ్తూ. చాలీచాలని వస్త్రాలు సర్దుకుంటూ... వాస్తవంలోకి వచ్చిన నేను; బిక్కచచ్చిపోయి....ఆమె ఎలా అర్థంచేసుకుందో....అంతలోనే తేరుకున్నాను. మేల్కొన్న మానవత్వంతో నా సూట్ కేస్ తెరిచి. పాత బట్టల జత యిచ్చాను.




కట్టుకొని. శరీరం "కప్పుకోమని". ఆమె బట్టలు తీసికొని "అటు" వెళ్ళింది.... ఎంతకీ తిరిగి రాకపోతే 'సభ్యత' కాకపోయినా. కుతూహలంగా 'అటు' చూశాను ఏమైందా అని. దూరంగా టీ స్టాల్ దగ్గర.. నేనిచ్చిన బట్టలు కుదువ బెట్టి. ఆత్రంగా రొట్టె కొనుక్కొని తింటూ. ఆమె ... ... నేను నివ్వెరబోయాను .. శరీరం దాచుకోమని యిచ్చిన బట్టలు. క్షుద్బాధతీర్చాయి ....ఏ అవసరం గొప్పది? నాలో నేనే మధనపడిపోయాను....




తె. క. స
చందా
మరచిపోకు!

ప్రఖ్యాత నవలా రచయితను ఓ జర్నలిస్టు "మీ 80 వ ఏట కూడా మీరింత ఆరోగ్యంగా వుండటానికి గల కారణమేమిటి?" అనడిగాడు.

అందుకతని జవాబు "నాకు 9 ఏళ్ళ వయసు వచ్చేవరకూ సిగరెట్లకూ. మధువుకూ. స్త్రీలకూ దూరంగా వుండటమే" అని.

ఓ స్కూల్లో తెలుగు పంతులుగారికి బొత్తిగా ఇంగ్లీషు రాదు. అయితే ఇంగ్లీషులోనే మాట్లాడాలనే కోరిక ఉండేది. పాపం ఆయనకి 'గెటవుట్' పదం ఒక్కటే వచ్చు. క్లాసులో ఎవరైనా విద్యార్థి అల్లరి చేస్తే "గెటవుట్" అని అరిచేవాడు. మళ్ళీ అతన్ని లోపలికి రమ్మనేందుకు ఇంగ్లీషు పదం ఏమనాలో తెలీదు. కనుక ఆ పంతులుగారు క్లాసు బయటికి వచ్చి "గెటవుట్" అనేవాడు. వెంటనే విద్యార్థి క్లాసులోకి దూరేవాడు.

"ఏరా! హనీమూన్‌నుంచి ఎప్పుడు రావటం?"

"నిన్న."

"మరి వెళ్ళేప్పుడు నువ్వేమో ఊటీ పోవాలని. నీ భార్యేమో ఊటీ వద్దని, కాశ్మీరు పోవాలని వాదులాడుకుంటిరే! మరి ఎలా చేశారు?"

"దానిదేముంది? నేనేమో ఊటీవెళ్ళాను-నా భార్య కాశ్మీరు వెళ్ళింది."

"అప్పారావు జాడే లేదేమిట్రా? ఏమైపోయాడు?"

"వాడా! అప్పుడోసారి నీళ్ళలో పడిన ఓ అమ్మాయిని రక్షించి తర్వాత ఆమెను పెళ్ళి చేసుకున్నాడులే."

"అయితే రంగురంగా మాటూ జలక్రీడలాడుతూ హాయిగా ఉన్నాడన్నమాట!"

"కాని నీళ్ళంటే ఇప్పుడు తెగ అసహ్యించుకుంటున్నాడు మరి!"

"ప్రేయసీ! మన ప్రేమ విషయం మీ నాన్నగారికి ఎప్పుడు చెబితే బాగుంటుందంటావ్?"

"ఈ రోజు చెప్పడమే బాగుంటుంది డియర్! ఎందుకంటే నాన్నగారు తుపాకీని రిపేరుకిచ్చారు. మళ్ళీఅది రెండు రోజుల్లో రావచ్చు."

తెలుగుజ్యోతి
వెలుగు
మీ ఇంట్లో
ప్రసరిస్తే
మీకం
కళాభిలాష
కలుగు!

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాంస్కృతిక పత్రిక

సంపుటి : 5 జనవరి 1988 సంచిక: 1

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718) 461–5113

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

Committee Chairpersons

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201) 264–7422

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201)463–0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట:

మా సభ్యులకు, ఉత్తరులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు. క్రొత్త సంవత్సరం క్రొత్త బోర్డ్ ఆఫ్ ట్రస్టీలతో (19వ పేజీ చూడండి) ప్రారంభమవుతుంది. గత నాలుగు సంవత్సరాలుగా మన తెలుగు కళాసమితిని ఇప్పుడున్న బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు మీ అందరి సహకారంతో దినదిన ప్రవర్ధమానమయ్యేటట్లు చూశారు. అమెరికాలోనే గాక ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలుగు కళాసమితికి మంచి పేరువుంది. మనం ఆంధ్రజ్యోతి సహాయంతో నిర్వహిస్తున్న మినీకథల, కార్టూనుల పోటీల ద్వారా, ఆంధ్రప్రదేశ్ కళాకారులను ఇక్కడకు రప్పించే ఏర్పాటులవల్ల, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ బహుమతి గ్రహీతను కే.వి.రావు - జ్యోతి (శ్రీ) గార్లు ఇక్కడ ఉన్నందువల్ల, మరెంతో మంది శ్రేయోభిలాషుల ప్రోత్సాహం వల్ల మన ఆదర్శాలకు తగిన ఆదరణ లభిస్తుంది. చేయదలచుకున్నవి, అనుకున్నవి ఎన్నైనా ఉన్న సమయంలో అన్నీ చేయడం జరుగదు. ముందు ముందు మన ఈ ప్రణాళికలను మన యువతరం వారికి బదిలీ చేయాలి. వారే ముందంజవేసి ఈ కార్యక్రమములను నిర్వహించగలగాలి. అప్పుడే మన సమితికి సుస్థిరత్వము ఏర్పడుతుంది. ఈ విషయమును ముందు వచ్చే బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు గుర్తించవలెనని కోరుకుంటున్నాను. నాకు, మా బోర్డ్ ఆఫ్ ట్రస్టీలకు చేయూతనొసగిన ఎంతోమంది వారందరికీ వందనములు. నాకు చేయూతనొసగిన ట్రస్టీలందరికీ కృతజ్ఞతలను తెలుపుకొంటూ, రాబోవు ట్రస్టీలకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ..

— రామకృష్ణ జొన్నాడ
అధ్యక్షులు, (RKJ)

## విషయ సూచిక: INDEX


1. ఆమె.. నేను.. కథ.. "భాగవతుల" ...3
2. మా మాట ...4
3. Application form ...5
4. Sankranti announcement ...6
5. సంగీత మూర్తి త్రయ దినోత్సవము ...7
6. Hindu Religion ... Venkat Kanumalla ...8
7. 20 Questions of the month .. K.V.Rao ...9
8. మగబుద్ధి.. కథ... మానేపల్లి ...10,11
9. స్త్రీ... గేయం.. విశ్వేశ్వర్ ...11
10. తల్లి.. " ... కాశీనాథ ...11
11. తీపి బాధ.. " ... శిఖామణి ...11
12. వివాహిత స్త్రీలు... వ్యాసం.. కొల్లకూరి కృష్ణ ...12
13. ఈ వింత మహిళాలోకం ... ఒక భర్త ...12
14. ఆడా! మగా! సమానత్వం.. వ్యాసం.. డా॥ నందివాడ పుతలీబాయి ..13
15. బంగారు గాజులు.. కథ... ఎన్. పద్మావతి ...14,15
16. నో వెకెన్సీ... కథ... ఎస్. సుజాత ...15
17. తెలుసుకోవలంటే, చూద్దాం.. బంగారు సరోజిని ...16
18. వంట - వార్పు ... బంగారు సరోజిని ...16
19. చీకటి కోణాలు.. గేయం... ఇందిర ...17
20. ఆ చివరి వెలుగు రేఖ... గేయం.. టి.వి. ...17
21. కూచిపూడి ఆర్ట్ అకాడెమీ... ...18
22. Election Result ...19
23. 1987 Tax Returns ... Dama Venkaiah ...20,21
24. Matrimonial ...22,23
25. Pen Pals ...23,32
26. సుందరకాండము ... ...24,25,2
27. నీలి... కథ ... కె. రసులక్ష్మి ...26,27
28. పాఠ్యవందనాలు .. పురాణం సీత ...28,29
29. ఫ్రూట్ ఆఫ్ ఎరర్స్.. కథ.. నిర్మలాదిత్య ...30,31
30. ANSWERS TO 20 QUESTIONS ...33



ADVERTISERS: 1. Ali Enterprises 29, 2. ATIF 2, 3. B&A Security 4. Bank of Baroda 18, 5. Bank of India 28, 6. Chand Palace 6 7. Century 21 25, 8. Dama 27, 9. Delhi Palace 30, 10. Coral & Jade 9, 11. India Bazaar 26, 12. Jewels India 3, 13. Kamala Enterprises 11, 14. Kasturi Potharaj 6, 15. Krishna Vempaty 22, 16. Lakshmi Palace 7, 17. Lakshmi Vadapalli 18, 18. Madras Sari Center 14, 19. Murthy Mukkavilli 16, 20. Paul Rajan 16, 21. Prasad Gudavalli 22, 22. Priya Fabrics 23, 23. Radhika Nagubandi 33 24. R.K. Video 24, 25. Ramalakshmi Yerramilli 23, 26. Sapna Sarees 35, 27. Sam & Raj 36, 28. Sari Emporium 8, 29. Shobha Sarees 34, 30. Skyline Travels 32, 31. State Bank of India 17 32. Thoga Viswam 5, 33. Vijaya Radhkrishna 5, 34. Vaikunta Murty Gulivindala , 35. VRD Systems 24, 36. Neetha Corals 2

PLEASE PATRONIZE OUR ADVERTISERS. BRING IN MORE ADVERTIZING AND MAKE TELUGU JYOTHI & TFAS STRONGER. YOUR COOPERATION IS VERY MUCH APPRECIATED.


**ముఖచిత్రం:**
"సంక్రాంతి శోభ"
చిత్రకారుడు: శ్రీ తాడికొండ శివకుమార శర్మ, PISCATAWAY


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

Ad Rates: Full Page $300, $\frac{1}{2}$Page $175, $\frac{1}{4}$ Page $100 per year.

Live the good life.

THE EQUITABLE
Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



FOR SPECIALIZED & PERSONAL CARE

FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399


**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ________________ LAST ________________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ________________ LAST ________________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ________________ ________________

ADDRESS: ________________ NO./STREET/APT.NO.

________________ CITY/STATE/ZIP CODE

PHONE: ________________

OCCUPATION: ________________ MEMBER'S ________________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE____________ SIGNATURE____________

================================================

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

------------------------------------------------

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

------------------------------------------------

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

THIS IS THE TIME OF THE YEAR THAT YOU RENEW YOUR MEMBERSHIP AND GET "TELUGU JYOTHI" UNINTERRUPTEDLY. PLEASE LET US KNOW ANY CHANGES IN THE ADDRESS. AS WE SEND THIS JYOTHI BY THIRD CLASS MAIL, POST OFFICE WILL NOT REDIRECT THE JYOTHI. ON YOUR ADDRESS LABEL, IF M87 EXISTS, YOU HAVE TO RENEW THE MEMBERSHIP FOR 1988. LM- MEANS LIFE MEMBER, ANY OTHER CLASSIFICATION INDICATES THAT YOU ARE NOT A MEMBER AND WE ARE SENDING THIS AS COURTESY. IT COSTS US LOTS OF MONEY TO SEND THIS FREE FOR A LONG TIME. PLEASE SEND YOUR MEMBERSHIP. OUR AD RATES: Full page:$300, $\frac{1}{2}$page: $175, $\frac{1}{4}$ page: $100 per 12 issues.

Change in address form:

Name:________________

Address:________________

City, State, Zip code:________________

========================================

Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. K.V. Rao, Dr. K.V.R. Chary, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala

========================================

6

Telugu Cultural Center cordially invites you and your friends to a grand celebration of :

# * SANKRANTI *

Date : January 23, 1988. Saturday. *Note change*

Time : 3.30 PM to 8.30 PM

Place : CONACKMACK MIDDLE SCHOOL
Whitherspoon Rd. Piscataway, N.J.

Programme : 3.3o PM to 4.00 PM Registration & Coffee
4.00 PM to 6.00 PM Cultural Program ---
Songs, Dances, Rock Music and Popular Songs with Orchestra by " SWARA LAHARI "., A Play "Bhajantreelu" written by Mr. Bhamidipati Radhakrishna & directed by Dr. A. Sathyanarayana.
6.30P.M. to 8.30 P.M. ... Dinner

Donation : Members - $15. per Family or $6 per person
Non Members - $7. per person.
Children under Age 12 FREE.

DIRECTIONS : N.J. Turnpike Exit 9 or US 1 , take Rte 18 North (becomes River Rd), turn right into Park Ave and then left into Whitherspoon Rd. From I-287 take exit for Rte. 18 South, then turn left into Park Ave and then turn left into Whitherspoon Rd.

R.S.V.P. : January 1, 1988. Please call
Mrs. Manu Das Tadepalli 201 463 8832
Mrs. Visala Chiruvolu 201 287 3163

# తెలుగు సాంస్కృతిక కేంద్రం

## "సంక్రాంతి వేడుకలు"

తేదీ: జనవరి 23, 1988, శనివారం. *Note change*

సమయం: 3.30 PM - 8.30 PM

స్థలం: కనాక్‌మాక్ మిడిల్ స్కూల్
పిస్కాటవే, న్యూ జెర్సీ.

కార్యక్రమం: నృత్యాలు, పాశ్చాత్య సంగీతం,
పాటలు, "స్వరలహరి" చే
లలిత సంగీత విభావరి.
మరియు "భజంత్రీలు"
హాస్య నాటిక, రచన: భమిడిపాటి రాధాకృష్ణ
దర్శకత్వం: డా. ఎ. సత్యనారాయణ

విరాళం: డా. 15/- సభ్యులు (Per Family)
డా 6/- సభ్యులు (Per Person)
డా 7/- సభ్యేతరులు (Per Person)

*Please note the change in the date*

NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
in cooperation with the
**TELUGU CULTURAL CENTER**

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

# SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(IN HONOR OF SARVASRI THYAGARAJA, SYAMA SASTRI, MUTHUSWAMY DIKSHITAR)

**ON MARCH 5, 1988 SATURDAY, AT 9.30 A.M.**
**at FOOD SCIENCES AUDITORIUM, COOK COLLEGE,**
**RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NJ.**

**Program** (TENTATIVE)

| | | |
|---|---|---|
| 9.30 - 10.00 am | - | Pooja |
| 10.00 - 11.00 am | - | Singing of Kritis of the Trinity |
| 11:00 - 12.00 noon | - | Vocal & Instrumental Music by Children |
| 12.00 - 1.00 pm | - | Lunch |
| 1.00 - 1.45 pm | - | GUEST ARTIST CONCERT (TO BE ANNOUNCED) |
| 1.45 - 4.00 pm | - | Participation by Adults in instrumental and vocal music |

తెలుగు కళా సమితి
మరియు
తెలుగు సంస్కృతి కేంద్రం
సమర్పించు
"సంగీత మూర్తిత్రయ దినోత్సవం"
(సర్వశ్రీ త్యాగరాజ, శ్యామశాస్త్రి, ముత్తుస్వామిదీక్షితార్) గార్లను సంస్మరిస్తూ

కార్యక్రమం: మార్చి 5, 1988, శనివారం.
(ఉజ్జాయింపుగా)

| | | |
|---|---|---|
| ఉదయం | 9.30 - 10.00 | : పూజ |
| | 10.00 - 11.00 | : మూర్తిత్రయ కీర్తనలు |
| | 11.00 - 12.00 | : గాత్ర, వాద్య సంగీతం (పిల్లలకు) |
| మధ్యాహ్నం | 12.00 - 1.00 | : మధ్యాహ్న భోజనము |
| | 1.00 - 1.45 | : కచ్చేరి (ఆహ్వానితులచే) |
| | 1.45 - 4.00 | : గాత్ర, వాద్య సంగీతం (పెద్దలకు) |

(For information on participation till March 7, 1987: Mr. Sankara Rao Polepalli (201) 264-7422; Mr. C.S. Sastry (201) 390-4037; Mrs. Prabha Raghunath (201) 463-0876; Mrs. Amba RAo (718) 463-5472; Dr. Rama K. Jonnada (201) 267-1764; Mrs. Manu Das (201) 463-8832: **ONLY THE KRITIS OF THE TRINITY SHOULD BE PRESENTED.**



**DIRECTIONS:** New Jersey Turnpike to Exit 9 to Rt.18 North or West to Rt.1 South*-Garden State Parkway to Rt. 1 South*- Rt.287 North or South to Rt.1 South* -*ON RT.1 SOUTH AFTER PASSING SEARS ON THE RIGHT IN NEW BRUNSWICK, NJ TAKE THE College Farm Road EXIT. AT THE YIELD SIGN MAKE RIGH AND AFTER 3/4 MILE MAKE RIGHT INTO THE PARKING LOT. ON RT. 1 NORTH AFTER ROUTE 130 TAKE College Farm Road EXIT. FOLLOW THE ROAD TO THE RIGHT, UNDER RT.1 AND AFTER PASSING SQUIBB ON LEFT MAKE LEFT AT THE YIELD SIGN. AFTER 3/4 MILE MAKE RIGHT INTO PARKING LOT OF THE FOOD SCIENCES BUILDING.




## LAKSHMI PALACE
************************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564



CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

**1. Is Rama, (the Supreme Lord Narayana's seventh incarnation), justified in killing Vali?**

It is the duty of a king to develop the art of government and in accord with the law, put down transgression. Vali has violated justice and his conduct is condemned by all. Lust was his only mentor. A younger brother should be considered as one's own son. When Sugriva is still alive, Vali has taken over Ruma, the wife of Sugriva and had marital relations with her. Since Vali has not respected the wife of his own brother, retribution followed. A King has to punish the person who is not conforming to the social code of the law. Any man who makes his daughter, sister or sister-in-law an object of lust, is punishable by death. (The prevailing law during Ikshvaku dynasty). Also Manu Smriti (the law book) dictates that the king who does not put down vice himself assumes the guilt. Snares, nets and traps, either open or concealed can be used to catch wild animals, since, a wild animal like Vali was engaged in putting to death a sober one like Sugriva. Rama is not guilty of killing Vali, even though he was not fighting with Rama directly. (As per Kishkinda Kanda of Valmiki Ramayana)

**2. Rama sent His pregnant wife Sita to the forest, even though she did Agnipravesha and even after Brahma said "Sita is the greatest Pativrata. Why?**

After leaving Sita in the forest, Lakshmana was grieving a lot and the charioteer Sumantra tried to console him thus: " Do not grieve about Sita, O! Lakshmana. It was a curse that is acting now. Formerly there was a conflict between Devas and Asuras. All the asuras took refuge with the wife of the great sage Bhrigu. She gave them protection and they once again started their abominable acts. The Supreme Lord, Vishnu, having failed to pursuade her, had to sever the head of Bhrigu's wife with His Sudarshana Chakra. Seeing the death of his wife, Bhrigu in his anger, cursed the Supreme Lord "Thou shalt take birth in the world of men, O! Janardhana and there you too live separated from Your wife for many years." In spite of His being capable of revoking the curse, the Supreme Lord said, "For the good of the worlds, I will make Myself subject to Your curse." And the curse has taken its course only during the Rama incarnation whereby Rama has to live for many years separated from Sita.
(As given in the Uttara Kanda of Valmiki Ramayana.)

**3. In spite of his taking Sita a captive, why Ravana could not approach her by force?**

After getting many boons from Brahma and Siva, Ravana became very proud of his powers and took forcibly the beautiful wives of many kings, Rishis, Gods and other Asuras. These ladies submerged in the ocean of grief, cursed Ravana thus: " Till now no one has been able to put an end to the wicked deeds of this Rakshasa. Since he enjoys in laying has hands on other's wives, let a woman be the cause of death of this wicked being." (Hence, Sita was the cause.) On another occasion, Rambha was forcibly taken by Ravana and inflamed with desire, he ravished her. Though a celestial nymph, Rambha was married to Nalakoobara, the son of Vaishravana (who is the brother of Ravana). In spite of the pleas of a daughter-in-law like Rambha, Ravana was no way kind to her. When Nalakoobara heard of the piteable story of Rambha, he cursed Ravana: "Despite the lack of love for him, Ravana ravished you. On this account, he will never be able to approach any other woman unless she too shares his love. If, carried away by lust, he does violence to any woman who does not love him, may his head split into seven pieces."

Hence Ravana never tried to enjoy Sita forcefully.
(from Uttara Kanda of Valmiki Ramayana)

---

Note: IF YOU HAVE ANY QUESTIONS ABOUT OUR RELIGION OR ANY MYTHOLOGICAL EPISODE, PLEASE SEND YOUR QUESTIONS TO Dr. Kanumall THROUGH "TELUGU JYOTHI".

శ్లో. పక్షిణాం బలమాకాశం మత్స్యానా ముదకంబల ।
దుర్భలస్య బలోరాజా బాలానాం రోదనంబలమ్ ॥
తా. పక్షులకు ఆకాశము బలము, చేపలకు నీళ్ళుబలం,
బలహీనులకు రాజుబలము, బాలురకు రోదనము బలం.

**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§
is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum every month, Telugu Jyothi publishes 20 interesting questions, someeasy, some difficult, some fascinating - and provides answers elsewhere in this issue. This month's topic is 'aviation'. Ever since Orville Wright, on Dec 17th, 1903 piloted the first controlled and powered flight for about 60 sec. at Kill Devil Hill, near Kitty Hawk on Brodie Is of N. Carolina, man has never stopped from trying to get better and better in flying. Credit for the achievements go not only to the brillinat designers Orville and Wilbur Wright, but also to numerous experimentors before them.

1. What is meant by 'aviation' ?
2. What is meant by 'Mach' ? Does it vary due to any reason ?
3. What was Wright brothers occupation before inventing 'flying machines' ?
4. Who flew first (controlled flight) for more than one hour ?
5. Who flew first solo flight across Atlantic ? How did he return back ?
6. Who holds the record for 'around the world' flight as far as time is concerened ?
7. Whc first started the 'skywriting' ?
8. When did man finally succeed in ascending into air ?
9. Who was the first one to design a model helicopter ?
10. Who started the first commercial transatlantic flights ?
11. Which is larger : Airship or Hindenbergh ?
12. Which has more engines amongst Boeing 707.727,737,747,757, and 767s ?
13. Who flew across Pacific first ?
14. Which is world's fastest (non-commercial) plane at present ?
15. When did the 'jet age' set in ?
16. Who was the first man/woman to fly faster than speed of sound ?
17. Who was the first woman to make a transatlantic flight and when ?
18. First International Aviation Meet. Where and when ?
19. Who made the first transcontinental flight (across USA) and when ?
20. What is the cost of a Boeing 767 ? (make a guess).

Answers on page no........33




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

శేషగిరి యేడాది క్రితం బదిలీఅయి బెజవాడ నుంచి యిక్కడికి వచ్చాడు. ఈ మధ్య అతనికీ నాకూ బాగా పరిచయం కూడా పెరిగింది. అది స్నేహంగా కూడా వృద్ధి అవు తోంది.

ఆ రోజు ఆదివారం-

ఇద్దరం సినిమా హాలుదగ్గర కలిశాం. వాళ్ళింటికి చుట్టాలు వచ్చిపడ్డారట. ఆ దాడినుంచి విశ్రాంతి కోసం సినీమాకి వచ్చాడు. నాలుగు నెలల తరువాత ఇన్నాళ్ళకు మళ్ళీ సినీమాకి వెళ్ళాను. ఇద్దరం పక్కపక్కనే కూచున్నాం.

అతను ఆఫీసు పనిమీద ఇటీవల పదిరోజుల పాటు హైదరాబాద్‌లో గడిపి వచ్చాడు. ఆ విశేషాలు ఒకటొకటీ చెప్పుకొస్తున్నాడు. నా మట్టుకునాకు సినీమాకంటె ఆ కబుర్లే బావున్నాయి.

ఇంటర్వెల్ తరువాత సినీమాకథలో ఒక కొత్తఅమ్మాయి ప్రవేశించింది. అందంగా సన్నంగా, చాలా తాజాగా వుంది. ఆ అమ్మాయిని చూసి, శేషగిరి కొత్త విశేషాలు చెప్పడం మొదలుపెట్టాడు.

"సరిగ్గా యిలాగే వుంటుందా అమ్మాయి కూడాను. వయసు మహావుంటే ఇరవయిరెండు ఇరవయిమూడేళ్ళుంటాయి. టైపిస్టుగా కొత్తగా ఉద్యోగంలో చేరిందట. ఎంత ఫైన్‌గా వుం టుం దో చెప్పలేం . సినీమా తారలందరూ ఆ పిల్లముందు బలాదూరే. కంఠం బహు శ్రావ్యంగా వుంటుంది. చాలాచలాకీగా వుంటుంది. మరి ఆమె ఎందుకలా మామూలు టైపిస్టుగా వుండిపోయిందో! కిలకిలలాడుతూ నవ్విందంటే - ఓహ్ - ప్రాణం గిలగిలలాడిపోవల్సిందే.

ఎవరు ఏ విషయం గురించి మాట్లాడుకోవడం ప్రారంభించినాసరే రాజకీయాలు, క్రీడలు, వ్యాపారం, సాహిత్యం, సినీమాలు, కళలు.... చాలా త్వరలో ఆడవాళ్ళకబుర్లలోకీ, సెక్స్‌కబుర్లలోకీ దిగిపోతారు. ఈ సంగతి నేను చాలాకాలంనుంచి గమనిస్తున్నాను. ఆఫీసు భోగట్టాలు, ప్రమోషన్లు, బదిలీలు ఇలా మాట్లాడుతూ మాట్లాడుతూ నోరూరేలా చెప్పడం ప్రారంభిస్తారు. ఎక్కువభాగం, ఊహలు కల్పితాలూను - శేషగిరి యిందుకు భిన్నంకాదు. ఆఫీసు కబుర్లు చెప్పిచెప్పి ఆడపిల్ల గురించి ఆకర్షణీయమైన కబుర్లు ప్రారంభించాడు.

"పాపం పేదపిల్ల. ఒకరోజున నన్ను వాళ్ల యింటికి కూడా తీసుకు వెళ్ళింది. ఒక పాత కాలపు డాబాయింటిలో వుంటున్నారు. తండ్రి వెంకట శాస్త్రి చిన్నతనంలో నవాబు దగ్గర కొలువు చేశాడు. ఆ వుద్యోగం వూడిపోయాక ఏదో ప్రయివేటు కంపెనీలో పనిచేశాడుట. ఒకపక్కకూలిపోతున్న పాతకాలపు డాబాయిల్లు తప్ప ఏమీ లేదు. పెన్షన్ లేదు - అతనికి నలుగురు మొగపిల్లలూ, ఇద్దరు ఆడపిల్లలూను. మొగపిల్లలిద్దరు తగువు తెచ్చుకుని వేరు కాపురం వెళ్లిపోయారు. ఆడపిల్లల్లో ఈ అమ్మాయి చిన్నది - తండ్రి వయసు డెబ్బయి పైనే - నాకు జాలి వేసింది వాళ్ళస్థితి చూసి" - అని ఆగాడు శేషగిరి. కొంచెం ఊపిరి తీసుకుని మళ్ళీ ఉత్సాహంగా ప్రారంభించాడు.

"నాకు పెళ్ళయి వుండకపోతే - సమస్త ప్రపంచాన్ని ఎదిరించి అయినాసరే, ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకుని వుందును. నలభయిరెండేళ్ళ ఈ వయసులో యవ్వనం క్రమక్రమంగా నిష్క్రమిస్తున్న సమయంలో ఆమెతో నేను పొందిన సౌఖ్యాలు...నా వల్ల కాదు- నేను వర్ణించలేను - నేను మళ్ళీ టీనేజ్ కుర్రాణ్ణయి పోయానంటే నమ్మ..." తన అనుభవాల్ని




# మగబుద్ధి

మానేపల్లి

ఇంకా బ్లూఫిల్మ్‌లో చూస్తున్నట్టున్నాడు శేషగిరి.. ఆ విషయం అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. చీకట్లో కూడా ఆ ముఖకవళికలు తళతళలాడి పోతున్నాయి.

''నేను హైదరాబాద్‌లో వుండవలసిన రోజులకంటే ఎక్కువే వుండిపోయాను. ఇంతలో ఆ అమ్మాయికి సహజమైన అడ్డు రానే వచ్చింది- చివరి రోజున సుల్తాన్‌బజార్‌కు వెళ్లి రెండు చీరలు కొనిపెట్టి, ఆమె పర్సులో రెండు వంద నోట్లు కూడా పెట్టాను. వద్దన్నది. నా బలవంతానే పుచ్చుకున్నది -''

''మళ్లీ హైదరాబాద్ వెళితే కలవవచ్చునన్న మాట-'' అన్నాను చిరునవ్వు నవ్వుతూ.

''ష్యూర్ ష్యూర్ - '' అంటూ నవ్వేడు. కాని వెంటనే అతని ముఖంలో రంగులు మారి పోయాయి. ఈసారి అతని కంఠంలో కూడా మార్పు కనిపించింది.

''మరొక గంటలో గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కుతాననగా ఆఫీసు ఫ్యూన్ నాతో ఒక దారుణమయిన విషయం చెప్పాడు. ఆ అమ్మాయి మరికొందరితో కూడా లోగడ యిలాగే చేసిందిట. మొదట చాలా అమాయకంగా నటిస్తుందట. తరువాత క్రమంగా కథలోకి దించుతుందట. నాకు ఎంతమాత్రం నమ్మబుద్ధి కాలేదు - ఆమె అనాఘ్రాత పుష్పం అనీ - ఆ సుగంధాన్నీ, మకరందాన్నీ చవి చూచిన మొదటివాడిని నేనేననీ ఎందుకో ఒకమూల నాకు నమ్మకం వుంది - ''

సినిమా కళ్లముందు కదుల్తోందిగానీ - మా యిద్దరి మనసులోనూ మెదుల్తున్న ఆలోచనలు వేరు-

''నా సూట్‌కేస్‌లో బహుశా ఆ అమ్మాయి ఫొటో మా ఆవిడ చూసి వుండవచ్చు. నేను వెంటనే గ్రహించి ఆ ఫొటో తీసుకొచ్చి ఆఫీసులో నా బీరువాలో చాలా రహస్యంగా దాచేశాను. రెండు మూడు రోజులు మా ఆవిడ చాలా ముభావంగా వుంది. బాధపడుతోందనీ, పైకి చెప్పలేక పోతోందనీ అర్థమైంది. నన్ను మాత్రం మాటవరసకైనా అడగలేదు. గత పదిహేనేళ్ళుగా ఆమెతో కాపురం చేస్తున్నాను. ఏ విషయంలో చూచినా ఆమె వంటి నిజాయితీ గల భార్య వుండబోదు - ఇన్నాళ్ళకు నేనే ఆమెను మోసం చేశాను - భార్యలలో శీలాన్నీ, నిజాయితీని కోరే మగవాళ్లు, ఆ సూత్రం తమకు కూడా వర్తిస్తుందనుకోకపోవడం, మగవాడు ఎంతమంది పరాయి ఆడవాళ్లతో కులికినా ఫర వాలేదనుకోవడం ఎంత ఘోరం - ''

ఉన్నట్టుండి శేషగిరి ఈ విధంగా మాట్లాడటం నాకు అమిత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇప్పుడేకదూ అనాఘ్రాత పుష్పం గురించి మాట్లాడాడు - !

ఇంతలో తెరపై ''శుభం'' అనే అక్షరాలు కనిపించాయి. సినిమా లోంచి బయటకు వచ్చాడు శేషగిరి. దారిలో శీలం, పవిత్రత, భార్యాభర్తల్లో ఒకరిపట్ల మరొకరి నిజాయితీ ఇత్యాది అంశాల గురించి మాట్లాడాడు శేషగిరి.

** ** **

నిన్న - అవును నిన్ననే - సాయంత్రం ఆరుగంటల వేళలో టర్నర్ చౌల్ట్రీ దగ్గర సూపర్ బజార్‌లో శేషగిరీ, అతనిభార్యా షాపింగ్ చేస్తూ కనిపించారు. శేషగిరి భార్యను నేను అదేచూడటం!

ఆమె ఎవరో కాదు - అవును - ఆమె!

ఈ విశాఖపట్నంలోనే సుమారు 15 సంవత్సరాల క్రితం విశాఖపట్నపు బీచ్‌లో ఎంతో అన్యోన్యంగా సాయంత్రాలు గడిపాం! ఎంత వెన్నెల కరగదీశాం! పెళ్లి చేసుకుతీరాలని ఎన్ని కలలుగన్నాం! ఎంత ఆందోళన పడ్డాం! నాకు వుద్యోగం లేదు - అంటే తలిదండ్రుల్ని ఎదిరించి ఇవతలికి రావడానికి తగిన ఆర్థికస్థోమత, సాంఘికభద్రత లేవు. స్నేహితులు మాయిద్దర్నీ ఎంతకాలం పోషిస్తారు. ఇంతలో ఆమె నెల తప్పడం... ఆ సమయంలో డాక్టర్‌శేఖర్ మమ్మల్ని కొంతవరకు ఆదుకున్నాడు. త్వరలోనే ఈ గొడవలు బయటికి రాకుండా ఆమెకు పెళ్లి జరిగిపోయింది...

ఈ కథంతా కొద్ది సెకండ్లలో కళ్లల్లో మెదిలింది.

దూరంనుంచి - జనంలోంచి - ఆమె నన్ను చూసింది. చాలా స్పష్టంగా చూసింది. కానీ గుర్తించిన లక్షణాలు ముఖంలో కనపడకుండా చాలా జాగ్రత్తపడింది. ఒకరి కొకరం ఎదురయ్యే పరిస్థితి తెచ్చుకోకుండా -నేను అక్కడే పుస్తకాల షాపులోకి దూరి అద్దాల్లోంచి వార్ని చూశాను.

స్త్రీలో మాత్రమే పవిత్రతను ఆశించే మగబుద్ధి ఎంత స్వార్థపర మైనది! ఇందుకు నేను కూడా మినహాయింపుకాదు - !

ఎరువు తెచ్చుకుని చదివే జ్యోతి కన్నా మీ స్వంత జ్యోతి ఎంతో తృప్తి నిస్తుంది ట్రై చేయండి




స్త్రీకి హృదయముంది
...... అది నవనీతం
స్త్రీకి ప్రాణముంది
...... ఆమె బొమ్మకాదు
రాయి అసలే కాదు
ఆమె గౌతమి
కరుణాంతరంగ
గంగ
స్త్రీ!

-నిఖిలేశ్వర్




## తల్లి

ఆమె తల్లి
ఆతడు బిడ్డ
చిన్నప్పుడు
ఏడిపించాడామెని
అన్నం తినమని
ఇప్పుడు
ఏడిపిస్తున్నాడామెని
అన్నం పెట్టమని!

—కాశీనాథ అండ్ కాశీనాథ

## లిపి బాధ

ద్వారానికి ఒయ్యారంగా
అనుకొని నిలబడి
మునిపంటితో
పెదవి నొక్కిపట్టి
కాలిబొటన వేలుతో
నేలను రాస్తున్నావుగాని
బొటనవేలు తీసి చూడు
నేలకు నీ వేలికి మధ్య
నలుగుతున్న నా హృదయం
మూలుగుతోంది

—శిఖామణి

**KAMALA ENTERPRISES**

**INDIAN GROCERY STORE**

**(ROUTE 27)**
**251 FRENCH STREET**
**NEW BRUNSWICK, N.J.**
**08901**
**(201) 246-8262**
**Y.S. MURTHY**

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
**8:00 A.M. TO 8:30 P.M.**

## అవివాహిత స్త్రీలే ఎక్కువ అవుతున్నారు! ఎందువలన?

ఆంధ్ర జ్యోతి నిర్వహించిన దసరా స్త్రీల వ్యాస రచన పోటీలో రు.300 మొదటి బహుమతి పొందిన వ్యాసం — ఆంధ్ర జ్యోతికి కృతజ్ఞతలతో — కె.క.

పూర్వం 'అష్ట వర్షాత్ భవేత్కన్యా' అనే సంప్రదాయాన్ని అనుసరించి, రజస్వల అయిన విస్యసు ధార పోస్తే కన్యాదాన ఫలం దక్కదని మూఢంగా విశ్వసించి, పాలుగారే పసిపిల్లలకు వివాహాలు జరిపించేవారు. ప్రభుత్వం 'శారదా బిల్లును' అమలులోనికి తెస్తే ఈ పద్ధతి కొనసాగదని భయపడి, తత్పూర్వమే నెలల శిశువులకు సైతం వివాహాలు జరిపించారు. శారదా బిల్లు అమలులోనికి వచ్చేక, ఆ చట్టం అమలులో లేని యానాం వంటి ప్రాంతాలకు తీసుకు వెళ్లి బాలికలకు పెళ్ళిళ్ళు చేశారు.

ఇక ఆధునిక కాలానికి వస్తే, 'డిగ్రీ' చదువు ఈ కాలపు స్త్రీ- పురుషులకు కనీస విద్యార్హత. అది పూర్తయ్యే నాటికి 20 సంవత్సరాల వయసు వచ్చేస్తుంది. ఆలోచనా పరిధి విస్తృత మవుతుంది. బుద్ధి వికసిస్తుంది. తల్లి దండ్రులు తెచ్చిన వరుడితో తలవంచుకుని మూడు ముళ్ళు వేయించుకునేందుకు ఆధునిక స్త్రీ సిద్ధంగా లేదు.

ఇప్పుడు అసలు సమస్య ప్రారంభం అవుతుంది. పూర్వ స్త్రీల వలె సంపూర్ణంగా తల్లితండ్రుల మీద ఆధారపడదు. పశ్చిమ దేశాల యువతిలా తనకు తానుగా వరుణ్ణి నిర్ణయించుకోలేదు. కొన్ని సంవత్సరాల క్రితం ఒక పేరున్న రచయిత 'శుక్రమహార్దశ' అని ఒక కథ రాశారు. ఆ కథానాయిక విద్యాధికురాలు, ఉద్యోగస్తురాలు. తనకు వివాహం కాకపోవడానికి కారణం తన అన్నలు పూనుకుని తనకు సంబంధాలు చూడక పోవడమే అని ఆమె నిందిస్తుంది. కథానాయకుడు "సమాన హక్కులు, సమాన ఆస్తులు, సమాన వుద్యోగాలు పీట క్రింద వేసుక్కూర్చుని వెధవల్లారా! వెతకండిరా! నాకొక కానీ కట్నం పుచ్చుకోని, కలెక్టర్ మొగుణ్ణి' అని మీ అన్నలను నిందించడం ఏం సబబు?"అంటాడుఆమెతో. ఆమె వివాహానికి ఆచరణీయ మార్గం కూడా చెపుతాడు. "మీకు వచ్చిన యువకుడిని మీరే ఎన్నుకుని 'పెండ్లి చేసుకుందామా?' అనడగండి. ఒప్పుకుంటే సరి. లేకుంటే మరొక వ్యక్తి"అని... కాని ఈ చొరవ(చాలా మంది అభిప్రాయంలో తెగింపు) ఆధునిక స్త్రీకి లేదు. విద్యా, వైజ్ఞానిక రంగాలలో ఎంతో ముందడుగు వేసి పురుషులను అధిగమించిన స్త్రీ వివాహ, శృంగార విషయాలలో సిగ్గుల మొగ్గగానే వుండిపోయింది. ప్రాచీన కవులు, ఆధునిక రచయితలు కూడా స్త్రీకి సిగ్గే



సింగారమని ఆమెను 'బ్రెయిన్ వాష్' చేశారు. వివాహ విషయంలో చొరవ చూపించే స్త్రీకి వివాహం కావడం అసంభవం. బరి తెగించిన దానిగా సంఘం ముద్ర వేసే ప్రమాదం వుంది.

పురుషుడు విద్యావతి అయిన స్త్రీని యిష్టపడతాడు. స్నేహం చేస్తాడు. ఆమె అంగీకరిస్తే ఆమెతో కల్సి విహరిస్తాడు. కానీ వివాహమాడటానికి వెనుకంజ వేస్తాడు. కొందరు పురుషులు విద్యావంతురాలైన స్త్రీతో వివాహానికి సమ్మతిస్తారేమో కానీ, ఆమె విద్య తన బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్ప గలిగేటంత వరకు, సంఘంలో తన హోదాకు తగినంత వరకు పరిమితమవాలని ఆశిస్తాడు. కారు లాగ, ఫోనులా, పామేరియన్ డాగ్‌లా విద్యావంతురాలయిన భార్య హోదాకు చిహ్నం. ఈ కారణంగానే స్త్రీకి ఎక్కువ చదివే కొలదీ వివాహావకాశాలు తగ్గుతూ వస్తున్నాయి. తన కంటే తక్కువ చదువుకున్న పురుషుడిని స్త్రీ భర్తగా అంగీకరించదు. పురుషుడు కూడా తన కంటే విద్యాధికురాలయిన స్త్రీని భార్యగా స్వీకరించలేడు. ఆధిపత్యం చలాయించడం పురుషుడికి, ఆ ఆధిక్యతకు లోబడడం స్త్రీకి అలవాటై పోయింది.

విద్యావతుల స్థితి యిలా వుంటే వుద్యోగినుల పరిస్థితి మరొకలా వుంది. ఉద్యోగం చేసే భార్యను ఏ యువకుడూ కోరుకోడు. ఒక వేళ అలా కోరుకున్నాడంటే దానికి కారణం అతని ఆర్థికావసరాలే. స్త్రీ ఉద్యోగం ఆమె స్వేచ్ఛను, వ్యక్తిత్వాన్ని సూచించదు. ఆ కుటుంబ ఆర్థికస్థితిని మాత్రమే సూచిస్తున్నది. ప్రస్తుత సమాజంలో వుద్యోగినుల పట్ల చాలా చులకన భావం వున్నది. వారు శీలానికి అంతగా ప్రాముఖ్యతను యివ్వరని, పది మంది మగవారిలో బరితెగించి తిరుగుతారని సమాజంలో అపప్రథ వున్నది. కొంత ఈ కారణంగా కూడా వుద్యోగినుల వివాహావకాశాలు తగ్గిపోతున్నాయి.

ఉద్యోగినులకు వున్న మరొక సమస్య: వైద్య విద్యలో పట్టభద్రురాలయిన స్త్రీ మరొక వైద్యుడిని వివాహం చేసుకోవాలని ఆకాంక్షిస్తుంది. ఇతర వుద్యోగులు ఆమె సాధక బాధకాలను గ్రహించే అవకాశం తక్కువ. దంపతులిద్దరూ వైద్యులయితే ఒకరి సహాయ సహకారాలు ఒకరికి లభిస్తాయి. కానీ ఒక వైద్యుడు ఈ విధంగా ఆలోచించనక్కర్లేదు. "నేను అలిసి ఇంటికి వస్తే, ఆమె నాతో పాటు వస్తే ఎలా? సాధారణ స్త్రీ వల్ల ఎక్కువ సౌఖ్యం కల్గుతుంది" అనుకోవచ్చు.

మెడిసిన్ ఆఖరి సంవత్సరం చదువుతున్న నా స్నేహితురాలిని ఒక డాక్టరు చూసి, యిష్టపడి ఆమె తల్లి తండ్రులకు వివాహం చేసుకుంటానని కబురుచేశాడు. అయితే, ఆయన పెట్టిన షరతు ఏమంటే వివాహానంతరం ఆమె వుద్యోగం కానీ, ప్రాక్టీసు కానీ చేయరాదు. చాలా తర్జన భర్జనల అనంతరం ఆమె తల్లిదండ్రులు అతని షరతును అంగీకరించి ఆమె వివాహాన్ని జరిపించారు. చాలా మంది స్త్రీలు వివాహాన్నో, ఉద్యోగాన్నో దేనినో ఒకదానిని మాత్రమే కోరుకోవలసిన సంకట స్థితిలో వున్నారు.

ఉద్యోగిని కాని యువతికి వివాహం విషయంలో 'ఛాయిస్' ఎక్కువ. ఆమె ఎవరినయినా వివాహ మాడవచ్చు. ఉద్యోగిని చాలా విషయాలు ఆలోచించాలి. ఇద్దరికీ ఒకచోట వుండడం కుదురుతుందా? ఎన్ని సంవత్సరాలకు ఒకసారి బదిలీ వుంటుంది? ఒకరు స్టేట్ గవర్నమెంట్, మరొకరు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగా? సెలవలు వుంటాయా? పిల్లల చదువులు వగైరా వగైరా.... కష్టపడి చదివి, మరెంతో కష్టపడి సంపాదించుకున్న వుద్యోగాన్ని వదులు కోనూ లేరు. వివాహాన్ని మానుకోలేరు.

సరే. వరకట్న సమస్య వుండనేవున్నది. వరకట్నం ఇచ్చుకోలేని స్త్రీ వివాహానికే అనర్హురాలు. వరకట్నం ఇచ్చుకోగలను కదా అనే ధీమాతో ఏ స్త్రీ వుండరాదు. వరునికి వధువు విద్య కావాలి. వినయం కావాలి. అందం, వంట, పాట, వీలయితే నృత్యం అన్నీ కావాలి. కట్నంతో పాటు ఈ కోరికల చిట్టా పెరుగుతూ పోతోంది. ఇంతకూ ఆమె వరునికి మాత్రమే నచ్చితే చాలదు. కాబోయే మామగారు, అత్తగారు, ఆడపడుచులకు, మరుదులకు అందరికీ నచ్చాలి. మామగారికి కట్నంమీద ఆశ. అత్తగారికి లాంఛనాల మీద ఆశ. ఆడపడుచులకు ఆడపడుచు కట్నం, లాంఛనాల మీద ఆశ. వరుడికి మోటార్ సైకిళ్ళు, ఫారిన్ ట్రిప్‌లపై ఆశ.

పాపం! పిచ్చి పెళ్ళి కూతురూ, ఆమె అభాగ్యపు తల్లితండ్రులు ఇందులో ఏ ఒక్క కోరిక తీర్చకపోయినా పెళ్ళి కాదు. తీరుస్తామని మధ్య పెట్టి పెళ్ళి చేస్తే 'కిరోసిన్ శిక్ష' వుండనే వున్నది. వీరుగాక పుత్ర రత్నాలు దులపరించుకుని పోయిన బాధ్యతలను నెత్తిన వేసుకుని పెళ్ళిని వాయిదా వేస్తున్న వృద్ధ కన్యలు మరెందరో!

మరి అవివాహితు సంఖ్య పెరగక ఏమౌతుంది?

—కాళ్ళకూరి కృష్ణ

---

### లేవండి! మహిళాలోకం...

ఒక ఎక్స్‌ప్రెస్టెడ్ భర్త......

రెండు వందలు చీరలుండగా.....
లక్ష్మి పాలెస్‌లో వచ్చిన క్రొత్త చీర కొనాలా?
సేఫ్ డిపాజిట్ వాల్ట్ నిండిపోయినా.....
ఇండియా వెళ్ళి క్రొత్త నగలు కొని తేవాలా?
వంటింటి కేబినెట్ లలో చోటు లేకపోయినా...
ఇంకా సిల్వర్, స్టీలు గిన్నెలు సంపాదించాలా?
పార్టీలలో రాని వాళ్ళను గురించి చెప్పి....
ఎగతాళి చేయాలా?
పిల్లల ఘన కార్యాలు పోటీగా...
ఊరంతా చాటాలా?
ఆ పోటీలలో గెలిచిన వాళ్ళ మీద....
అసూయ పడాలా?
ఇవేం లేకపోతే జీవితం వృథా అంటారా మరి!
సంఘంలో ఎన్నో సమస్యలున్నాయిగా తీర్చవలసినవి....
దీనులెంతో మంది వున్నారుగా దిక్కు చూపడానికి...
తెలియని విషయాలెన్నో వున్నాయిగా తెలుసుకోడానికి..
అబలలు కారే మీరు
శక్తి, సహనాలలో తక్కువా, కారు!
ఝాన్సిలక్ష్మి, ఇందిరా గాంధి పుట్టిన దేశం నుండి
సంఘంలో మార్పులు, పిల్లలలో మన విలువలు
మీరూ తేగలరు, కాదు... కాదు 'మీరే' తేగలరు!!

# ఆడా! మగా! సమానత్వం???

..... డా|| నందివాడ పుతలీబాయి, FLUSHING, N.Y.

"రాగానే ఎదురెళ్ళి మంచి నీళ్ళీయక పోతేనేం!" విసుక్కుంది లలిత. డా|| వందన కృష్ణమూర్తి నవ్వుకుంటూంటే ఒళ్ళుమండింది లలితకి.
"అందుకనే మన ఆడవాళ్ళు అంతలోకువ" స్వగతంలో లలిత.
"ఏమండీ! ఇంత ఆలస్యమయిందేం!" అడిగింది వందన భర్తతో.
"నేనున్నానని నువ్వు ఏమీ చూసుకోవు. నువ్వు ఆఫీసుకు పట్టుకెళ్తావని బిస్కట్లు, పళ్ళు తెచ్చాను. నిన్న లిప్‌స్టిక్ లేదనుకున్నావని ఈ వేళ అదీ కూడా తెచ్చేసరికి ఆలస్యమైంది. సరేనా!" అన్నాడు కృష్ణమూర్తి. లలితకే మాటలేవీ రుచించలేదు.
"ఎలాగైనా మీ మగవాళ్ళకి అహం జాస్తి, బావా! ఒప్పుకో," అంది.
"అందుకు కారణం ఎవరంటావు లలితా?"
"అందరూనూ!" అంది లలిత.
"నాకేమో ఆడా, మగా యిద్దరూ సమానమేనంటాను." అన్నాడు.
"మాటలు చెప్పడం కాదు. ఇది ఎప్పటికీ జరగని పని! మొన్న మన కామేశ్వర్రావు యింటికెళ్తే మా స్నేహితురాలు మా అక్కకి మళ్ళీ ఆడపిల్లేనా! పాపం!! అంది. నాకు భలే కోపం వచ్చి తనన్నయ్యకి కొడుకు పుట్టాడని సంతోషంగా చెప్తే, "అయ్యో! పాపం!!" అని చప్పరించేసరికి దానికి చిరాకేసింది." అందరూ నవ్వుకున్నారా మాటలకి.
అప్పుడు వందన, "నువ్వు చెప్పేదన్న నిజమే లలితా! ఇది పురుషాధిక్యత ప్రపంచం. కనుకనే ఏదైనా సమస్య వస్తే దాన్ని ఆడదే అనుభవిస్తోంది. అందుకే అయ్యో! ఆడపిల్ల!! అంటూంటారు. కానీ అవి వెనకటి రోజులు లలితా! ఈ కాలంలో ఆడా, మగా యిద్దరూ సమానమే! అంటే పోటీగా కాదు. సహకారం, సమరసభావంతో కలిసి వుండాలి. నేను బావకి మంచినీళ్ళందించినా, తను పళ్ళు అవీ తీసుక వచ్చినా ఒకరికొకరు దాసోహం అనడం కాదు. గొప్పగా కూడా కాదు. ఒక్క స్త్రీయే గానీ, ఒక్క పురుషుడే గానీ స్వతహాగా ఏమీ చేయలేరు. విశాలదృక్పథంతో ఒకరినొకరు అర్థం చేసుకుంటే ప్రతి యిల్లూ సర్వసంపన్నంగా వుంటుంది."
"అది నవీన సమాజంలో జరగని పని అక్కా" అని లలిత అంటూంటే, కృష్ణమూర్తి "మీ చెల్లాయికి త్వరగా పెళ్ళి చేయి వందనా! తనే ఒప్పుకుంటుంది" అన్నాడు చిరునవ్వుతో.
"అక్కర్లేదులే! మా స్నేహితుల్ని చూస్తున్నాగా. సుఖమంటే తెలుసుకోవడానికి! రమ ఆత్మహత్య విషయం నీకూ తెలుసుగా బావా!" అంది లలిత నిస హగా.
"మనుషులు మారాలి. పాత ఆలోచనలు, కొత్త భావాలు సరిగ్గా కలువవు. మార్పు స్వతహాగా రావాలి. ఉదాహరణకి మనిల్లు చూడు. లలితా!" అన్నాడు
"మరి మా యిల్లో!!" అని ఎదురుప్రశ్న వేసింది లలిత. లలితకి బామ్మకి ఎప్పుడూ చుక్కెదురే. "అసలు లలితకి యింట్లో ఆడవాళ్ళెవరితోనూ పడదు." మరి అంత ఎగసి పడబోకే అంటుంది బామ్మ. "అసలు నీకు బదులు అన్నయ్యకు ఆ సీటు వచ్చివుంటే ఎంతో సంతోషించేదాన్ని. ఎంత చదివినా మళ్ళీ మేనసంబంధం చూసి పెళ్ళి చేయాల్సిన వాళ్ళమే కదా! అక్కకి మేనరికం వుంది కాబట్టి సరిపోయింది. ఎందుకింత చదువు చెప్పిస్తున్నారో మీ నాన్న" అంటుంది అమ్మ. మేనత్త "వాడదృష్టవంతుడు. హాయిగా కాలు మీద కాలు వేసుకుని మా నాన్నలాగ బ్రతుకుతాడు" అంటుంది అన్నని. అందుకే లలితకి కోపం! అన్నయ్యకి, తనకి ఎప్పుడూ పోట్లాటే ఆ విషయాలలో. లలిత ధోరణి గమనించి వందన యిలా అంది.
"రాముం చాలా మారాడే! లలిత వలన చాలా పాఠాలు నేర్చుకున్నానక్కా! అన్నాడు. సి.ఎ. కూడా చేస్తున్నాడు."
"అవునులే అక్కా! ఇదివరకు పెళ్ళికాని అమ్మాయిలందరూ మెట్రిక్యులేషన్‌కి వెళుతుంది అని వెనకేసుక వచ్చినట్టు!" అంది లలిత. అందుకు కృష్ణమూర్తి
"అలా కాదు! వాళ్ళ బాస్ కూడా చెప్పాడు. ఇంకో విషయం చెప్తే నీకు నవ్వు కూడా వస్తుంది. చెప్పనా!" అన్నాడు.
"చెప్పండి బావా!" అంది లలిత.
"మొన్న కలిసినప్పుడు వాడి ధోరణే మారింది. ఆడా, మగా సమానమన్న విషయం అందరూ గ్రహించాలి బావా! అయితే ఆ మార్పు ఒక్క రోజులో రాదు. క్రమంగా వస్తుంది. ఎందుకంటే వయిందుగా యిందుకు కారణం పెద్దల పెంపకం! నేను చెలాయించిన అధికారం, లలితను ఏడిపించే పనులు చేయడం చూస్తూంటే యిప్పుడు చిన్నతనమనిపిస్తుంది" అన్నాడు తెలుసా లలితా!"
"అమ్మయ్య! ఇన్నాళ్ళకి నా దారికి వచ్చాడన్నమాట. అన్నని చూస్తే నాకు నిజంగా చాలా అసూయగా వుండేది బావా! మొగపిల్లాడు, వాడు చేయందేమిటి అనేది బామ్మ. నేను పేచీ పెడితే, మా అమ్మ అలాకదూ! అల్లరి పెట్టకు. ఆడపిల్ల నెమ్మదిగా వుండాలనేది అమ్మ. నాకేమో బలే అన్యాయమనిపించేది బావా!" అంది.
"అదే రాముం కూడా అన్నాడు. చెల్లాయితో "నీకు చేత కాదా! ఆడపిల్లవా" అనకూడదు. నేనేం గాజులు తొడిగించుకోలేదు. మగవాడిని నాకేం అనే మాటలు యింట్లో రాకూడదట. అలాగే అమ్మాయిని "మొగరాయుడిలా తిరక్కు. ఆకుల్లో పిందెలాగ అణిగి మణిగి ఉండాలి అని అనకూడదట. పిల్లలందరికీ క్రమశిక్షణా, స్వయం వ్యక్తిత్వం, ఆత్మస్థైర్యం వచ్చేలాగా పెంచాలి" అన్నాడు లలితా!"
"అదే కాదు బావా! ఆడపిల్ల పెళ్ళవగానే ఇతరుల వలె తను కూడా పుట్టింటికి పరాయిదాన్ననుకుంటుంది. ఏదైనా సమస్య వస్తే తను కూడా అబ్బాయిలలాగా తల్లిదండ్రులతో [illegible] సందేహించకూడదు. రమ అత్తవారింటి గొడవలు చూడు! అంత కట్నం యిచ్చి ఖర్చు పెట్టి చేశారు. అది చచ్చిపోయింది బావా!"
"బాధ పడకు లలితా! కానీ ఒక్కమాట. అగ్గిపుల్ల గీస్తే పురుగు పారిపోతుంది కదూ. నిండు జీవితం నాశనం చేసుకోవడం రమ తప్పు. ధైర్యంగా నిలబడి తన అభిప్రాయాలు చెప్పగలగాలి. నీ జీవితం విషయం నీకే తెలియకపోతే మరెవరికుంటుంది?"
"మీరన్నది నిజమే. కానీ మన పెంపకంలో కూడా లోపం వుంది. ధైర్యం, స్థైర్యం నేర్పగలిగితే డబ్బు, చదువూ లేకపోయినా సుఖంగా బ్రతుకగలరు పిల్లలు." అంటూ వందన నిట్టూర్చింది

# బంగారు గాజులు

**ఎస్. పద్మావతి**

ఏమండోయ్ ఇప్పుడా! రావడం మీ కోసం గంటనుండి ఎదురు చూస్తున్న, ఇదిగోండి సంచి త్వరగా కూర గాయలు పట్టండి అవతల మా అమ్మవాళ్ళు వచ్చారు అంటూ సంచి అందించి ఎంత వేగంగా వచ్చిందో అంత వేగంగా లోపలికి వెళ్ళిపోయింది రాజ్యం అని పిలవబడే రాజ్యలక్ష్మి.

"ఆఫీసునుండి వచ్చిన భర్తకు అలసిపోయివుంటాడు కదా! కాస్త ప్రేమగా కాఫీ ఇద్దాం అని తెలియదుకాని కూరగాయల సంచి ఇవ్వడం మాత్రం బాగాతెలుసు" అనుకుంటూ వస్తున్న కోపాన్ని దిగమింగి లాంఛనప్రాయంగా అత్తగారిని పలకరించి బయట పడ్డాడు సదాశివరావు.

ఆనందంగా సినిమాకి వెళ్తున్న జంటలని బిజీగా తిరుగుతున్న మనుష్యుల్ని చూస్తూ నెమ్మదిగా నడవసాగాడు. కూరగాయలను గీచి గీచి బేరమాడి తక్కువ రేటు వున్నచోటకొని సంచిలో వేసుకొని నడుస్తున్న సదాశివరావు హఠాత్తుగా ఆగిపోయాడు. అతని దృష్టినాకర్షించి వస్తున్న ఎర్రటికాగితంతో చుట్టబడిన చిన్నఅట్టపెట్టి. నెమ్మదిగా అక్కడికి సమీపించి చుట్టూ పరికించి చూశాడు. ఎవరూ అతన్ని గమనించలేదు ఎవరి పనులలో వారున్నారు. సదాశివరావు గబుక్కున వంగి అట్టపెట్టెను జేబులో వేసుకొని ఏమి ఎరుగని వాడివలె ప్రక్కనే వున్న షాపులో కోడిగ్రుడ్లను బేరమాడసాగాడు.

ఇంతలో సన్నగా పీలగావున్న ఒకవ్యక్తి ఆయాసంగా రొప్పుతూ వచ్చి ఆ చుట్టుపక్కల వెతకనారంభించాడు నిరాశగా నిట్టూర్చుతూ, తన నిస్సహాయతకు బేలగా కళ్లనీళ్లు కార్చసాగాడు.

సదాశివరావుకి గ్రుడ్లు ప్యాక్‌చేసి ఇస్తుఆ వ్యక్తిని గమనించిన షాప్ యజమాని "ఏం పోగొట్టుకున్నారు" అని అడిగాడు.

ఆ వ్యక్తి కన్నీళ్లను తుడుచుకుంటూ ఏడుపుగొంతుతో సార్! నెలక్రితం మా అమ్మకి మందులకి డబ్బులేక మా చెల్లి గాజులు సేఠ్‌గారి వద్ద తాకట్టు పెట్టి వడ్డీకి డబ్బు తీసుకెళ్లాను. నా చెల్లెలు అత్తగారు గాజుల కోసం గొడవ పెడుతుంటే వారం రోజులు నానా తంటాలుపడి అప్పుతెచ్చి డబ్బుకట్టి గాజుల్ని విడిపించుకొని వెళ్తు గంట క్రితం ఇక్కడే పోగొట్టుకున్నాను సార్!

ఇప్పుడు వట్టి చేతుల్తో ఇంటికి వెళ్ళి నా ముఖం ఎలాచూపను. గాజుల కోసం అత్తగారు పుట్టింటికి తరమడంతో ఇక్కడే వుంటున్న నా చెల్లెలు, నేను గాజులు తెస్తే అత్తవారింటికి వెళ్ళచ్చు అనుకుంటున్న దానికి ఏం సమాధానం చెప్పాలి. గాజులు వుంటేనేగాని ఇంట్లోకి రావద్దన్నదే అత్తగారు" ఇప్పుడెలా "దాని సంసారం నిలువునా కూలిపోతుంది సార్!" అని గొణుక్కుంటూ సదాశివరావుని చూస్తూ "సార్! మీరేమైనా చూశారా ఆ పెట్టెను అడిగాడు.

అప్పటికే సదాశివరావు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి కాసాగాడు. ఆ పెట్టెలో బంగారు గాజులున్నాయా! ఆహా! ఈరోజు ఎంతదృష్టం! పొద్దున్నే పాలు తేవడం కోసం నిద్రలేపేది రాజ్యమే కదా! ఏమైనా లేచిన వేళా విశేషం అని మనస్సులో పొంగిపోతూ.

"అబ్బే అలాంటిదేం చూడ లేదే అని ఆ వ్యక్తికి చెప్పి గ్రుడ్లకి డబ్బు చెల్లించి వడివడిగా సంతోషంగా అడుగు లేయసాగాడు.

కొద్ది దూరం పోయిన తరువాత తనను అనుసరించి వస్తున్న ఒక వ్యక్తిని గమనించాడు. సదాశివరావు వెనక్కి తిరిగి చూస్తే దగ్గరికి వస్తు ఆగమన్నట్లు సైగ చేశాడు, ఆ వ్యక్తి.

సదాశివరావుని భయం ఒక్కసారిగా ఆవరించింది. "కొంపతీసి నేను ఆ గాజులు దొరికితే తీయడం చూశాడా: ఏమిటిః ఇది తలుచుకున్న వెంటనే సన్నటి వణుకు ప్రారంభమైంది అతని శరీరంలో.

ఆ వ్యక్తి సదాశివరావు దగ్గరగా వచ్చి "మీరా గాజులు తీయడం నేను చూశాను" సూటిగా అన్నాడు.

ఒక్కసారిగా గుండె ఆగినంత పనయ్యింది సదాశివరావుకి "నా అంచనా కరెక్టే అయ్యింది, ఇంతకీ ఇతను నేను గాజులుతీసుకోవడం చూశానంటున్నాడు. మరా వ్యక్తికి ఎందుకు చెప్పలేదు అని (ఆలోచిస్తూ నిల్చున్నాడు) ఆలోచించసాగాడు.

ఇంతలో అతను "మీరు ఆలోచించే దేమిటి నాకు తెలుసు సుమారు వెయ్యిరూపాయల విలువైన గాజుల్ని సొంతం చేసుకున్నారు. మీక్షేమం కోరి నేను ఈ విషయం బయట పెట్టలేదు. అందువలన గొడవ లేకుండా చెరిసగం తీసుకుందాం. గాజులు మీరు వుంచుకోండి నాకు అయిదువందలు ఇవ్వండి చాలు అన్నాడు.


**MADRAS SARI CENTER INC.**

35-62 73rd Street, Jackson Hts., NY 11372

TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

సదాశివరావు కొంచెం సేపు ఆలోచించాడు. అయిదువందల రూపాయలు ఇవ్వాలంటే బాధగావున్నా. ఇవ్వకపోతే అసలుకే మోసం వస్తుందని ఆ రోజే తీసుకున్న జీతంనుండి అయిదుపచ్చనోట్లను తీసిచ్చాడు.

"రాజ్యం"! గుమ్మంలో నుంచే కేకేస్తూ వచ్చి భార్యకు సంచి అందించి "నీకేం తెచ్చానో చెప్పుకో" ఉషారుగా అన్నాడు సదాశివరావు.

"ఏముంటుంది ఈరోజే జీతాలుగా చీరో, జాకెట్ ముక్కో తెచ్చుంటారు అంది, అంతకన్నా ఇంకేం తెస్తారు అన్నట్లుగా చూస్తూ.

జేబులోనుండి అట్టపెట్టెను తీసి ఆమె మొహం ముందు ఆడిస్తూ "నో! నో! అవేమీకాదు. ఇవేమిటనుకున్నావ్. బంగారపు గాజులు అన్నాడు. (సదాశివరావు)

అంతే ఒక్కసారిగా వెయ్యి సూర్యుళ్లకాంతి ప్రత్యక్షమైంది రాజ్యం మొహం మీద, సంతోషంతో "ఎక్కడివండీ! ఎప్పుడు చెయించారు చూపించండి", అంటూ తొందరపెట్టసాగింది.




ఆమె తొందరకి నవ్వుకుని అట్టపెట్టె మూత తీశాడు సదాశివరావు. అప్పటివరకు ఆతృతతో ఎదురు చూస్తూన్న రాజ్యం వెలుగుతున్న మొహం నల్లగా మాడిపోయింది. వెంటనే

"ఏమిటండీ ఈ వేళాకోళం: బంగారు గాజులని చెప్పి ఈ పాతప్లాస్టిక్ గాజులు తీసుకొస్తారా, నన్ను ఫూల్ చెయ్యడానికి, అయినా ఇది ఏప్రియల్ నెలన్నా కాదు కదా"! అంటూ రుసరుసలాడింది. ఆశ్చర్యంగా మాస్తున్న సదాశివరావు కళ్లకి గాజులక్రింద వున్న కాగితం, కనబడింది. తీసి లోలోపల చదవసాగాడు.

"మీ పేరేమిటో తెలియదుకాని మీకిప్పటికే తెలిసిపోయిందనుకుంటాను మేం చేసిన మోసం. మేము అంటే గాజులు పోయినవని ఏడ్చుకుంటూ చెప్పిన వ్యక్తి, నేను, ఇద్దరం తోడుదొంగలం ఒక విధంగా మీరూ దొంగే; దొరికినవస్తువు ఎవరిదో తెలిసికూడా ఇవ్వక పోవడం నేరమేకదా! మనుష్యుల బలహీనతని వాడుకుని నాటకమాడుతూ డబ్బు సంపాదించి జీవనాన్ని గడుపుచున్నాం మేం "దురాశ దుఃఖం చేటు" సామెత గుర్తుంచుకోండి శలవ్.

ఏమిటండీ ఆకాగితం అంటూ అడుగుతున్న రాజ్యాన్ని నిలువుగుడ్లేసుకుని మాడసాగాడు ఫూల్ ఫెలో సదాశివరావు. ●

## తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# నో వేకెన్సీ...

అతడు... ఎన్నో మెట్లెక్కుతున్నాడు. దిగుతున్నాడు. నో వేకెన్సీ బోర్డు లతడికి స్వాగతం చెబుతున్నాయి. "అబ్బా... ఖాళీ లేదు పోవయ్యా" అనే కసరింపు లెదురవుతున్నాయి. ఆకలికీ, శ్రమకూ ఓర్చుకోలేక పోతున్న అతని తల అవమానభారంతో వంగిపోతోంది. యూనివర్శిటీ ఇచ్చిన గోల్డ్ మెడల్ మోయలేనంత బరువుగా అనిపించింది. దాన్ని చేతిలోకి తీసుకని ఒక్క క్షణం ఆర్ద్రంగా చూశాడతడు. తరువాత బలం కొద్దీ విసిరేశాడు. పారలేక పారుతున్న మురుగ్గుంటకు ఆనకట్ట వేసింది మెడల్.

అతని ముఖంలో ఆవేశం ప్రజ్వరిల్లింది.

నేరుగా ఒక ఆఫీసులోకి నడిచాడు. అక్కడ ఉద్యోగం కోసం ఒక అభ్యర్థి అధికారికి లంచం ఇస్తున్నాడు.

అతడు ఆ అభ్యర్థిని వేగంగా పక్కకు తోసి, అధికారిని చితక బాదాడు.

"రికమండేషనూ, లంచాలకూ లొంగిపోయి ప్రతిభను అణగద్రొక్కే ఈ దేశం నా కక్కరలేదు. సమర్థతకు పట్టంకట్టి, నిజాయితీకి అధికారం ఇచ్చే నా దేశాన్ని నేను తయారుచేస్తాను!" అతడు ఆవేశంగా పిడికిలి బిగిస్తూ అన్నాడు.

మరో నలుగురు యువకులు చేతులు జత కలిపి అతని అండగా నిలిచారు.

"కట్! ఒ.కే.!" తృప్తిగా అన్నాడు దర్శకుడు రామనాథం.

** ** **

'విప్లవధ్వని' షూటింగ్ పూర్తయింది. దేశంలోని అరాచకత్వాన్ని, ప్రభుత్వం అసమర్థతను ఏకి పారే స్టేట్లుగా నిర్మించారని ఆ చిత్రం విడుదల కోసం ఎంతో మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

చిత్ర నిర్మాతకు మాత్రం ఆందోళన పెరుగుతోంది. లక్షలు వెచ్చించి నిర్మించిన చిత్రం విడుదలకు నోచుకోకుండా పోయి తలకు మించి అప్పుల్ని మిగులుస్తుందేమోనని భయపడసాగాడు. దానికి కారణం సెన్సార్ వారు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడమే. ప్రభుత్వాన్ని అవమానించే చిత్రానికి సర్టిఫికెట్ ఇవ్వమంటూ భీష్మించుక్కూర్చున్నారు.

రామనాథానికి ఈ పరిస్థితి సంకటప్రాయంగా వుంది. ఎన్నో క్లిష్ట సమస్యల్ని సినిమాలలో నయితే పరిష్కరించేడు గాని, జీవితంలో ఎదుర్కోలేదెప్పుడూ.

ఎవరో వచ్చి నిర్మాత చెవిలో ఏదో చెప్పారు. నిర్మాత ముఖంలోకి కళాకాంతులు ప్రవేశించాయి.

రామనాథంతో కలసి ఆ వ్యక్తి వెంట వెళ్ళాడు. ఎవరినో కలిశారు. ఎవరెవరినో బతిమాలారు. డబ్బు సంచులు చేతులు మారాయి. 'విప్లవ ధ్వని'కి సెన్సార్ అనుమతి లభించింది.

ఆ చిత్రం విడుదలయిన రోజున నటీనటులకు, సాంకేతిక వర్గానికి ఘనంగా విందు ఏర్పాటు చేశాడు నిర్మాత. అందరూ ఆ ఉత్సవంలో సంతోషంగా పాలు పంచుకున్నారు.

కానీ, లంచమిచ్చి లంచానికి వ్యతిరేకంగా చిత్రం తీసావే అంటూ మనసు చేస్తున్న గోలకు "కట్... ఒ.కే.!" అని చెప్పలేకపోయాడు దర్శకుడు రామనాథం. లంచానికి 'నో వేకెన్సీ' అనడం తప్పు కద!

\- ఎన్. సుజాత

## తెలుసుకొనండి చూద్దాం:

బంగారు సరోజినీదేవి
ROSLYN, NEW YORK

ఈ క్రింది ఆధారములతో ఏడక్షరముల పేరు, సకల కళలలో విరాజిల్లిన ఒక ఊరి పేరు.

1. 5,3 అక్షరములు కలిపితే ఒక పుణ్యక్షేత్రము
2. 4,6,7 " " నాడి
3. 2,6 " " ముసలితనము
4. 1,4,3,7 " " విధేయత
5. 7,6 " " రాక్షసి పేరు
6. 2,4,7 " " ప్రజలు
7. 4,6,7 " " చౌక
8. 2,5,7 " " ప్రపంచము
9. 5,2,7 " " ఏనుగు
10. 6,1 " " సూర్యుడు
11. 7,4,5 " " కాయగూర
12. 4,5,7 " " కొండ
13. 1,6,2 " " గోపిక
14. 5,1 " " గుహ
15. 2,7,4 " " నది పేరు.

(జవాబు 27 వ పేజీలో చూడండి.)

---

## వంటా - వార్పూ

.. బంగారు సరోజినీదేవి
ROSLYN, NEW YORK.

**కొత్తిమీర అన్నము:** (తప్పేడు బియ్యమునకు కొలతలు)

కావలసినదినుసులు: 1. కట్ట కొత్తిమీర, రెండు పెద్ద చెంచాల సెనగపప్పు, ఒకపెద్ద చెంచా మినపప్పు, ఒక చిప్ప ఎండుకొబ్బెర, ఎండుమిర్చి, ఆవాలు, జీలకర్ర, దాల్చినచెక్క, ఒక టీస్పూను చింతపండు పేస్టు, 4 లవంగాలు, పసుపు, ఉప్పు, నూనె.

తప్పేడు బియ్యం అన్నంగా వండాలి. సెనగపప్పు, మినపపప్పు, చిన్నముక్క దాల్చినచెక్క, రెండు ఎండు మిరపకాయలు, మూకుడులో కొద్దిగా నూనె వేసి దోరగా వేయించి పొడుము కొట్టాలి. ముందుగా కొబ్బరిని తురుముకోవాలి. వేడి మూకుడులో కొబ్బరి వేసి ఒక్క నిముషం వుంచి ఉప్పువేసి బ్లెండర్లో బ్లెండు చేసుకోవాలి. రెండు మిశ్రమములు కలిపి చింతపండు పులుసులో కలపాలి. నీరు ఎక్కువగా పోయకుండా గుజ్జులాగ చేసుకుని కొద్దిగా పసుపు వేసి అంతా బాగా కలియ కలపాలి. అన్నంలో, సన్నగా తరిగిన కొత్తిమీర, ఈ మిశ్రమము అంతా బాగా కలిసేలాగు కలిపి వుంచాలి. మూకుడు పెట్టి రెండు గరిటెలు నూనె వేసి, కాగాక, ఆవాలు, జీలకర్ర, లవంగాలు, ఎండుమిర్చి వేసి దోరగా వేగాక, కలిపిన అన్నం వేసి బాగా కలిపి కొంచెం సేపు వుంచి, ఆతరువాత దించి మూతపెట్టాలి. ఎవరికి సరిపోవు కారము వారు వేసుకొనవలయును . . .

— వచ్చేనెల మరికొన్ని.

---

అరమైలు దూరంలో వుండి, మీరు ప్రమాదం సంభవించటం చూశానంటున్నారు. అయితే, మీరు ఎంత దూరం స్పష్టంగా చూడగలరేమిటి? – అని ప్రశ్నించాడు వకీలుగారు, కోటయ్యని.

'అది నేను ఖచ్చితంగా చెప్పలేను గానండి, పొద్దుట నిద్ర లేవగానే, ఉదయించే సూర్యుణ్ణి స్పష్టంగా చూడగలుగుతాను. సూర్యుడు మనకి 93 మిలియనుల మైళ్ల దూరంలో వున్నాడని మీ వంటి పెద్దలు అంటూంటారు' అన్నాడు కోటయ్య.

"జగతి" సౌజన్యంతో —సి ప్రసాదరావు. నిడుప్రోలు




# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar



MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

## చీకటి కోణాలు

### శూన్యంలో నేను...

"ఇందిర"
SUFFERN, NY.

1. శూన్యంలో
శూన్యంలో
శూన్యంలో నేను....
నా గుండెల్లో —
నా హృదిలో
శూన్యం ......
శూన్యపు గాథపు
లోతుల్లో —
అట్టడుగున నేను....
శూన్యంలో నేను...

2. మంచితనపు
మంచె మీదుండే
ఆత్మహంతకులారా!
మీరు —
మాటల ఈటెల,
చూపుల శరాల
గుడిబండలతో
నన్ను
పాతాళపు లోతుల్లో
పార వేయగా
శూన్యం లో నేను...

3. ఎవరో
అదృశ్యంగా
కర్కశ హస్తాలతో
నా హృదయ కుసుమపు
రేకుల
నొక్కటొక్కటిగా
త్రుంచి త్రుంచి
నలిపి నలిపి
విసిరివేయగా
మిగిలింది
నా హృదిలో
శూన్యం....

4. మూర్తీభవించిన
మూర్ఖత్వపు
మౌనపు
మంచు బెడారిలో
హిమనీ ఆమనులు
తాకగా
ఘనీభవించిన
నాగుండె ఆలపించే
శూన్య గీతాలు.....

## ఏ చివరో వెలుగురేఖ

ఎంతో రాయాలనిపిస్తోంది
మన సంత వేగంగా భాష రావడం లేదు

చుట్టూరా ప్రపంచం శూన్యం
కానీ ఆశలారిపోకుండా నీ ఉత్తరం నా ప్రక్కనే

రాలేస్ వారి గాలిలో
విశ్రమించేందుకు శరీరాన్ని సిద్ధపరచాలి.

ఉదయాన్నే మళ్ళీ లేవాలి
పరుగెత్తాలి.
తీరం ఎడమైంది కాకున్నా,
సముద్రపు నీటిలో ఉల్లాసం జనించకున్నా,
జనబాహుళ్యం మధ్యలో ఈదులాడాలి.
పరిశ్రమించాలి.
జీవించాలి.
ఈ శూన్యంలో ఆశలారి పోకుండా
నీ సాన్నిధ్యం కోసం .....

...శ్రీ టి.వి. కాళిదాస్
గుంటూరు, ఆం.ప్ర.

ఓ భార్యకు రోజూ ప్రొద్దుటే భర్త కాళ్ళు పట్టుకుని దణ్ణం పెట్టటం అలవాటు. ఓ నాడు ఆమె భర్త "ఏం తప్పుపని చేసేవని నా కాళ్ళు పట్టుకుంటున్నావు?" అని చమత్కారంగా అడిగాడు. ఆవిడ అమాయకంగా "మిమల్ని పెళ్ళి చేసుకున్నాను కదండీ" అంది తన భర్తతో.


You have a friend



FOR YOUR EVERY BANKING NEED

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

RESULTS OF THE ELECTIONS TO BOARD OF TRUSTEES.
1988-1989

December 30, 1987

To

The Board of Trustees, TFAS
77 Hillcrest Avenue
Morristown, NJ 07960.

The nomination committee received nominations (duly proposed and seconded) of the following nine members to serve as trustees for the two calendar year period 1988 and 1989.

All the nominations are valid and hence we declare all these elected unanimously.

The nomination committee thanks the President and others who helped us in completing our task.

1. MR. MAHESWAR SALADI
2. MS. PREMA REDDY
3. DR. M.D.N. RAO
4. MS. BHARATHI KINTALA
5. MR. KRISHNA VEMURI
6. MR. RAMA K. CHALIKONDA
7. DR. V. RAJA RAO BANDARU
8. MS. MADHAVI VEMURI
9. MS. VIJAYALAKSHMI CHIMMIRI

Very Truly Yours,

Sd/- Dama Venkaiah
for the Nomination Committee.

MEMBERS:

1. Mr. Dama Venkaiah
2. Mr. T.N. Rao
3. Mr. Pothuri Reddappa Naidu


INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

DISCOUNT BROKER



Gives

FULL-SERVICE

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

Vaikunta Murty Gulivindala

WILLIAM M. CADDEN & CO.
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
800-221-2889 MURTY 212-747-5018
MEMBER, NASD / SIPC


Thanks: The editor and the editorial committee thanks DR. Ramesh K Jonnada and the other outgoing trustees for their cooperation and help in bringing Telugu Jyothi in time — Editor.


BANK OF BARODA

We bring you 78 years of service.
Dedication and Experience...
...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

Bank of Baroda
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

Services:
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC



కూచిపూడి ఆర్ట్ అకాడెమీ క్రొత్త భవనాలు, మద్రాసు, నవంబరు 23, 87

శ్రీ వెంపటి చిన్న సత్యం గారు రెండు సంవత్సరముల క్రితం కూచిపూడి ఆర్ట్ అకాడెమీకి శాశ్వత భవనాలు, ఒక హాస్టలు నిర్మించవలయునని తలపెట్టారు. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి MG రామచంద్రన్ మద్రాసులో మంచి స్థలము కేటాయించారు. ఆ స్థలం ఖరీదు కూచిపూడి ఆర్ట్ అకాడెమీ భరించుకున్న ఆ స్థలమును బాగుచేయుటకు ప్రారంభోత్సవ సమయములో MGR అప్పటికప్పుడు లక్షన్నర రూపాయలు కేటాయించారు. అయితే తగిన విరాళాలు సమకూరనందువల్ల భవన నిర్మాణాలు మందస్తుగా జరుగుతున్నాయి. అదీగాకుండా ప్రస్తుతము T'nagar లో వున్న బిల్డింగు నుండి ఫిబ్రవరి 1988 లో మార్చి వేయు. అప్పటికి కనీసం ఒక హాలు అయినా తయారవుతే బాగుండునని వారి ఉద్దేశ్యము. మొత్తం భవనం పూర్తి కావడానికి కనీసం లక్షలన్నర కావాలి అంటే ($90,000). ఈ సంవత్సరం కూచిపూడి ఆర్ట్ అకాడెమీ రజతోత్సవము. ఉదారులు తగిన విరాళాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. విరాళాలను కూచిపూడి ఆర్ట్ అకాడెమీ పేర To Dr. K. Raghunath, 1 Wood Lake Dr. Piscataway, NJ 08854 కి పంపించండి.

---

A Music concert "NEW SOUNDS"

(Affiliated to GRADUATE STUDENTS ASSOCIATION
RUTGERS UNIVERSITY, NEW JERSEY.
PRESENTS AN EVENING OF
LIVE INDIAN CLASSICAL MUSIC.

VOCAL: MRS. SIMANTHINI KAUTA
VIOLIN: MR. K.S. MANI
MRUDANGAM: MR. BANGALORE N. SATISH
ON: SATURDAY, JANUARY 16, 1988, 3.30 P.M
AT: LUCY STONE AUDITORIUM
LIVINGSTON COLLEGE CAMPUS, PISCATAWAY
RUTGERS UNIVERSITY.
FOR INFO: VIJAY: (201) 878-1889

EXIT 9 on NJTP to Route 18 North, Pass Memorial parkway bridge. At light straight onto Metlar's lane. 1st light Right (Davidson Rd.) Second left — First right - Find the auditorium 1 block further on the right hand side.

---

ఉత్తర అమెరికా ప్రవాసాంధ్రులకు, ఆంధ్రప్రదేశ్ కళాభిగుత్తులకు

సారథి వంశీ సంస్థ, వంశీ రామరాజు. మన కళాకారులకు, కార్యకర్తలకు తగిన సత్కారం, గుర్తింపులందజేస్తున్నది ఈ సంస్థ. జంట నగరాలలో గత పదేండ్లలో ఉత్తమ కార్యకర్తగా, సుమారు 25 సంస్థల ద్వారా అభినందనలందుకున్న శ్రీ రామరాజు గారు చేతల మనిషి. మొన్న నవంబరు 30వ తేదీన, మన తెలుగు జ్యోతికి 1987 "వంశీప్రియ" అవార్డును, శ్రీ కిడాంబి రఘునాథ్ గారికి "వంశీమిత్ర" అవార్డును యిస్తూ మన తె.క.స. ముఖ్యులు శ్రీ కే.వి. రావు, జ్యోతి రావు దంపతులను సత్కరించింది. అదేవిధంగా డిసెంబరు 19వ తేదీన, ప్రస్తుత "ఉత్తర అమెరికా తెలుగు సంస్థ" అధ్యక్షులు శ్రీ బూరుగుపల్లి వేంకటేశ్వరరావు గారిని కూడా సత్కరించింది. వంశీ సంస్థ పలువురు యువ కళాకారులకు ప్రోత్సాహమివ్వడమే కాకుండా పెక్కు అనుబంధ సంస్థలను కూడా నిర్వహిస్తున్నది. ఒక స్కూలు, డే కేర్ సెంటరు, ఉచిత గ్రంథాలయము కూడా నిర్వహిస్తున్నది. గత 9 సంవత్సరములుగా "వంశీ బర్కిలీ చలనచిత్ర అవార్డులను", "రేలంగి ఆర్ట్ అకాడెమీ ద్వారా హాస్యచిత్రముల అవార్డులను కూడా నిర్వహిస్తున్నది. నశించిపోతున్న మన కళలను, కళాకారులను చేయూతనివ్వడం వంశీ ఉద్దేశ్యాలలో ముఖ్యమైనది. తెలుగు కళలను అమెరికాలో ప్రదర్శించి మన ప్రతిభను చూపాలని ప్రయత్నం. ఈ సందర్భములో గత సంవత్సరం అమెరికాలో వంశీ బృందం పర్యటించింది. తెలుగు కళా సమితి అభినందనలు వంశీ కుటుంబానికి మనం ప్రకటించాము.

— కి.ర.

ఈనాడు నవంబరు 30, 1987



డాక్టర్ కె.వి. రావు దంపతులకు మెమెంటో అందచేస్తున్న అక్కినేని

## ప్రభుత్వంపై అక్కినేని విసుర్లు

హైదరాబాద్, నవంబరు 29 (న్యూస్‌టుడే): "నీళ్లు లేవు, కరెంటులేదు ఇదీ పరిస్థితి" సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నమాటలివి. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, ముఖ్యమంత్రిని దృష్టిలో ఉంచుకొని పరోక్షంగా అక్కినేని విమర్శలు చేశారు. రాష్ట్రానికి చెందిన తెలుగు కళాకారులను అమెరికాకు పిలిచి, కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్న అక్కడి తెలుగు కళాసమితి కార్యకర్తలకు నగరంలోని సంస్థ "వంశీ ఆర్ట్ థియేటర్స్" ఆదివారం సాయంత్రం నగరంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ అక్కినేని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో రెండు మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శలు చేశారు. అమెరికాకు చెందిన ఈ కార్యకర్తలు తమవాళ్ళయిన తెలుగు కళాకారులకు ఎంతో శ్రమకోర్చి ప్రోత్సాహం అందిస్తున్నందుకు మనం వారిని అభినందించాల్సిందేనని అంటూ ఈ రోజుల్లో చాలామందికి కృతజ్ఞతకు కృతఘ్నతకు తేడా "ముఖ్య"మైన వాళ్ళకే తెలియదని అక్కినేని అన్నారు. తనకు దేవుడంటే నమ్మకం లేదని; మామూలు మనుషుల్లో మంచితనమే తనకు దైవంతో సమానమని అక్కినేని చెప్పారు. దేవుడనేవాడిని పెద్దలు అవకాశం కోసం సృష్టించారని, అవినీతికి పాల్పడి డబ్బు సంపాయిస్తూ కూడా ఆ పాపాన్ని దేవుడిమీద వేస్తున్నారని తన అభిప్రాయమని ఆయన అన్నారు. మరో అడుగు ముందుకు వేసి దేవుడు వేరే ఎక్కడున్నాడు నేనే దేవుణ్ని, దేవుడి డబ్బు తీసుకున్నా ఫరవాలేదనే వాళ్ళు తయారయ్యారని తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల వ్యవహారాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. అమెరికా న్యూజెర్సీ తెలుగుకళా సంస్థ పక్షాన తెలుగు కళలను ప్రోత్సహిస్తున్నందుకు గుర్తింపుగా డా. కె.వి.రావు, డా. జ్యోతిరావు దంపతులను, అక్కడ 'తెలుగు జ్యోతి' మాసపత్రికకు సంపాదకత్వం వహిస్తున్న డా. కిడాంబి రఘునాథన్‌లను వంశీసంస్థ పక్షాన శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సన్మానించారు.

సభకు స్వాగతం చెబుతూ వంశీ అధ్యక్షుడు శ్రీ వంశీ రామరాజు తమ సంస్థ పక్షాన వచ్చే ఏడాది నుంచి వృద్ధులకు అనాథశరణాలయం, వికలాంగుల శరణాలయం ప్రారంభిస్తామని చెప్పారు. సన్మానం పొందినవారితోపాటు సభలో శ్రీ ఉండేలు మాలకొండారెడ్డి, సెన్సార్‌బోర్డ్ మెంబర్ శ్రీమతి మాడపాటి సరళారాణి ప్రభృతులు ప్రసంగించారు.

**SCHEDULES A&B (Form 1040)**
Department of the Treasury
Internal Revenue Service (X)

# Schedule A—Itemized Deductions

**(Schedule B is on back)**

▶ **Attach to Form 1040.** ▶ **See Instructions for Schedules A and B (Form 1040).**

OMB No. 1545-0074

**1987**
Attachment Sequence No. **07**

Name(s) as shown on Form 1040 | **Your social security number**

| Section | Line | Description | | | |
|---|---|---|---|---|---|
| **Medical and Dental Expenses** (Do not include expenses reimbursed or paid by others.) (See Instructions on page 21.) | 1a | Prescription medicines and drugs, insulin, doctors, dentists, nurses, hospitals, insurance premiums you paid for medical and dental care, etc. | 1a | | |
| | b | Transportation and lodging | 1b | | |
| | c | Other (list—include hearing aids, dentures, eyeglasses, etc.) ▶ | 1c | | |
| | 2 | Add lines 1a through 1c, and enter the total here | 2 | | |
| | 3 | Multiply the amount on Form 1040, line 31, by 7.5% (.075) | 3 | | |
| | 4 | Subtract line 3 from line 2. If zero or less, enter -0-. **Total medical and dental** ▶ | | 4 | |
| **Taxes You Paid** (See Instructions on page 22.) | | **Note:** Sales taxes are no longer deductible. | | | |
| | 5 | State and local income taxes | 5 | | |
| | 6 | Real estate taxes | 6 | | |
| | 7 | Other taxes (list—include personal property taxes) ▶ | 7 | | |
| | 8 | Add the amounts on lines 5 through 7. Enter the total here. **Total taxes** ▶ | | 8 | |
| **Interest You Paid** (See Instructions on page 22.) | | **Note:** If you borrowed any new amounts against your home **after** 8/16/86 and at any time in 1987 the total of **all** your mortgage debts was more than what you paid for your home plus improvements, attach Form 8598 and check here ▶ ☐ | | | |
| | 9a | Deductible home mortgage interest you paid to financial institutions (report deductible points on line 10) | 9a | | |
| | b | Deductible home mortgage interest you paid to individuals (show that person's name and address) ▶ | 9b | | |
| | 10 | Deductible points | 10 | | |
| | 11 | Deductible investment interest | 11 | | |
| | 12a | Personal interest you paid (see page 22) [12a] | | | |
| | b | Multiply the amount on line 12a by 65% (.65). Enter the result | 12b | | |
| | 13 | Add the amounts on lines 9a through 11, and 12b. Enter the total here. **Total interest** ▶ | | 13 | |
| **Contributions You Made** (See Instructions on page 23.) | 14a | Cash contributions. (If you gave $3,000 or more to any one organization, report those contributions on line 14b.) | 14a | | |
| | b | Cash contributions totaling $3,000 or more to any one organization. (Show to whom you gave and how much you gave.) ▶ | 14b | | |
| | 15 | Other than cash. (You must attach Form 8283 if over $500.) | 15 | | |
| | 16 | Carryover from prior year | 16 | | |
| | 17 | Add the amounts on lines 14a through 16. Enter the total here. **Total contributions** ▶ | | 17 | |
| **Casualty and Theft Losses** | 18 | Casualty or theft loss(es) (attach Form 4684). (See page 23 of the Instructions.) ▶ | | 18 | |
| **Moving Expenses** | 19 | Moving expenses (attach Form 3903 or 3903F). (See page 24 of the Instructions.) ▶ | | 19 | |
| **Miscellaneous Deductions Subject to 2% AGI Limit** (See Instructions on page 24.) | 20 | Unreimbursed employee business expenses (attach Form 2106) | 20 | | |
| | 21 | Other expenses (list type and amount) ▶ | 21 | | |
| | 22 | Add the amounts on lines 20 and 21. Enter the total. | 22 | | |
| | 23 | Multiply the amount on Form 1040, line 31, by 2% (.02). Enter the result here | 23 | | |
| | 24 | Subtract line 23 from line 22. Enter the result (but not less than zero) ▶ | | 24 | |
| **Other Miscellaneous Deductions** | 25 | Miscellaneous deductions not subject to 2% AGI limit (see page 24). (List type and amount.) ▶ | | 25 | |
| **Total Itemized Deductions** | 26 | Add the amounts on lines 4, 8, 13, 17, 18, 19, 24, and 25. Enter the total here and on Form 1040, line 33a ▶ | | 26 | |

**For Paperwork Reduction Act Notice, see Form 1040 Instructions.**

Schedule A (Form 1040) 1987

*Dama Venkaiah, Flushing, NY 

# 1987 TAX RETURNS

1986 Tax Reform Act reduced the tax rates but not taxes for all. In fact many middle income earners pay mroe taxes in 1987. It is the understanding that 1988 will be low tax year for some time to come because it seems almost certain taxes will go up again in 1989. The best way tax wise is to postpone income from 87 to 88 and prepone income from 89 to 88 and reverse for expenses.

Further 1986 T. R. A. increased the penalties for late payment of taxes. 1-15-88 is the date for final payment of estimated taxes for 1987.

Passive losses are no longer deductible for those over $150,000 Adjusted Gross income and partially deductible between $100,000 and $150,000 for properties placed in service after 1986. The deduction is phased out over 4 years for the properties placed in service prior to 1987. Deductible portions are 65% in 87, 40% in 88, 20% in 89 and 10% in 90 and NONE after 1990. A new form No 8582 is created for this purpose.

Profit on selling of a property is portfolio income (newly created classification) and foes not offset passive losses. The maximum deduction allowed is $3000.

The following items may need special attention and see the new Schedule 'A'on the opposite side.

1. MEDICAL EXPENSES: Currently amounts above 7.5% A G I are deductible. Those who are in the border line may club all in 87 by prepaying some definite expenses or in 88 by postponing if possible.

2. SALES TAXES:Both general sales taxes and those on automobiles are not deductible on personal return but are added to the cost and deductibel as depreciation if any business use of car is claimed.

3. INTEREST PAYMENTS:

   Home Mortgage interest: If you borrowed any new amounts against your home after 8/16/86 and if the total of all your mortgage debts was more than the cost of the home plus improvements you need to attach new form 8598.

   Personal Interest: Any interest on personal loans is deductible upto 65% in 1987 and 40% in 1988, It may be good idea to pay all interest including interest on insurance loans now than next year.

4. CHARITABLE CONSTRIBUTIONS: Any donations paid now results in higher tax savings and hence large donors may consider paying even 88 protion in 87.

5. MISCELLANEOUS DEDUCTIONS: Like medical expenses these are limited to 2% of A G I. Those in border line may club where possible in 87 by prepaying 88 expenses (such as professional dues, books, accountant fee etc.) or postpone all to 1988.

6. FORM 2106: Form 2106 has been split into two parts (a) Reimbursed employee business expenses go to line 23 form 1040 and (b) Unreimbursed employee business expneses go to schedule A miscellaneous deductions subject to 2% limitation.

These are some of the hot topics in taxes. If any of these or similar are in your mind please consult your accountant

*Tax , Insurance & Pension Consultant

MATRIMONIAL:

THIS IS A COMMUNITY SERVICE OFFERED BY TFAS. TFAS NOR ITS EXECUTIVE COMMITTEE, BOARD OF TRUSTEES OR ITS MEMBERS ARE NOT RESPONSIBLE FOR ANY CONSEQUENCES THAT MAY ARISE OUT OF THIS SERVICE. . . . . . . . . TFAS.

---

Correspondence Invited :

MX1) For a brahmin gentleman, 31 years highly qualified, working in NYC, US Resident; from well educated brahmin girls in US. Please call Mrs. Girija at (609)799-6303.

MX2) For a brahmin gentleman, 32 years, 5'6" tall, highly qualified, working in US; from educated brahmin girls of 25-28 age. Please call Mrs. Sarada at (417)883-8590.

MX3) For Andhra Vysya Engineer, 26 years, 5'11" tall, working in India; from attractive US immigrant/citizen girls under 25 years. Please call Mr. Chetty at (301)667-1316.

MX4) For Brahmin gentleman, 26 years, BS(EE), employed in Vizag, India; from US immigrant/citizen girls.Please call Dr.Swarna at (714)625-5810.

MX5) For a arya vysya gentleman, 26 years, 5'5" tall, Dentist,presently residing in US; from educated US immigrant/citizen girls. Please call Dr. Vinod at (312)921-3191.

MX6) by US citizen sister for her handsome Naidu brother, 31 yrs, 5'11" tall;fair;MSc,PhD;presently living in India. Please call (606)439-1680.

MX7) For a brahmin gentleman, 28 years, 5'10" tall, working in NYC,well qualified; from educated US immigrant/citizen brahmin girls. Please write to address given below.

MX8) For a naidu gentleman, 30 years, 5'8" tall, US resident, working in NYC; from educated girls. Please write to the address given below.

---

FX1) For a well educated brahmin girl, 30 years, 5'1" tall, working in NYC, US resident; from well educated brahmin gentlemen in US. Please write to the address given below.

FX2) For a well educated brahmin girl, 25 years, 5'4" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX3) By parents for their beautibul 27 years daughter, 5'2" tall, B.A; presently residing in US;from well settled US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX4) For a well educated brahmin girl, 21 years, 5'2" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX5) For a highly qualified brahmin girl, 24 years, 5'5" tall, well employed, US citizen; from well educated brahmin gentlemen. Please write to the address given below.

FX6) For a well educated brahmin girl, 24 years, 5'4" tall, US citizen; from well qualified brahmin gentlemen. Please write to address below.

FX7) For a well educated brahmin girl, 23 years, 5'1" tall, working in NYC; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please write to the address given below.

FX8) For a well educated telugu girl, 27 years, 5'1" tall, US citizen; from educated telugu gentlemen. Caste no bars. Write to address below.

FX9) For a well educated brahmin girl, 24 years, 5'3" tall, student; from well educated US immigrant/citizen brahmin gentlemen. Please call Mrs. Usha at (919)848-9641.

FX10) For well educated brahmin girls aged 23 and 22 years, 5' & 5'2" tall respectively, presently living in US; from well settled brahmin gentlemen. Please call Mrs. Sailaja at (714)623 3666.

Address for Correspondence :

TFAS Matrimonial Service, 13630 Sanford Ave #1E, Flushing, NY 11352.

---

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412,1 Hanson Pl
BROOKLYN,N.Y.11243

(718) 622-4300

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

Matrimonial (Continued)

MX9) For a well settled brahmin gentleman working in AT & T system, 26 year old, immigrant from good looking engineer or doctor girls - Please write to the address below.

MX10) For a vishwabrahmin boy, 26 yrs. 5'9" tall, US Citizen, (M.S. E.E.), well employed Well educated girls in US or India under 23. Please write to the address below.

FX11)For a good looking 19 year old B.COM Kamma girl residing in India, a well settled boy. Kamma or equivalent caste is agreeable. Father well settled Manager in BHEL, Hyd. Girl convent educated. Call (201) 463-0876.

PEN PAL CONNECTION:

The following are the members of Pen Pal who sent us the signed acceptance forms. Those interested are requested to correspond with them. Respondees should also send their acceptance forms: (On Page      of this issue)

1. Ms. Sangeetha Abkari, 19 yrs. Reading books, Tennis, Indian Classical dance, Playing Piano, 811 Manhattan Ave. Washington Township, NJ 07675
2. Ms. Sunita Abkari, 13 yrs , Reading books, Tennis, Indian Classical Dance, Playing Piano, 811 Manhattan Avenue, Washington Township, NJ 07675
3. Mr. Satish K. Vegesna, 21 yrs, Pen Friendship, Shttle Badminton, Cricket, get together, Reading Telugu Books. 41 Silver Lake Road, Staten Island, NY 10301.
4. Ms. Anupama Kattoju, 19 yrs, Drawing, Swimming, Listening to american & Telugu Songs. 2 Sockman Blvd. Mahwah, NJ 07430.
5. Mr. Kishan K. 19 yrs. Interested in Pen friendship, 1050 Markham Road #803, Scarborough, Ontario, Canada M1H 2Y7.

YOUTH, PLEASE READ THE FOLLOWING:

We have been hearing a lot from the youth that there is tremendous amounts of constraints put on them by us, (the first generation immigrants) and complaints that the FGIs do not know the needs and wants of the school-going and adoloscent children and youth. We would like to listen to your views. We are all trying very hard to understand the wants and provide the necessary advice and help to everybody. **We have been trying to reach you through "TELUGU JYOTHI" and through cultural funcitons. Please express your opinions through our journal. There is no use to complain without using the FORUM TO VOICE YOUR VIEWS.** If you do not want your name to appear, you can do so. But please sign and give your address. Editor will only know the origin. .. ED


**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSWICK
NJ 08901
(201) 246-7171

3542 STATE HWY. 27
KENDAL PARK
NJ 08824
(201) 297-1707

WEEKEND AND EVENING HOURS AVAILABLE



**GRAND OPENING ON MAY 16, 1987**

*************************************

§§§ P R I Y A   F A B R I C S §§§

*************************************

( I.E.M. INC. )

**56 BROADWAY, PASSAIC, NJ 07055**

**TELEPHONE: (201) 779-0772**

**## SAREES, DRESS MATERIAL & CORALS ###**

**#### costume tailoring ####**

( Ladies Dresses, Salwar Kameej , & Saree Blouses etc. )

FOR YOUR FABRIC & BEST COSTUME TAILORING NEEDS V I S I T P R I Y A

# ఉషశ్రీ చెప్పిన సుందరకాండము*

(గత సంచిక తరువాయి)

## "రామముద్రిక"

మద్విశిష్టాశ్చ తుల్యాశ్చ
సంతి తత్ర వనౌకసః
మత్తః ప్రత్యవరః కశ్చిన్
నాస్తి సుగ్రీవ సన్నిధౌ॥

అహంతావదిహ ప్రాప్తః
కిం పునస్తే మహాబలాః
న హి ప్రకృష్టాః ప్రేష్యంతే
ప్రేష్యంతే హీతరే జనాః॥

మా వానర యోధులలో రాజశాసనాన్ని పాలించని వాడు కాని, అవమానించేవాడు కాని మరుక్షణం జీవించడు. వారు అవలీలగా సముద్రం దాటగలరు. ఇక రామలక్ష్మణు లంటావా! ఇద్దరూ నా రెండు భుజాల మీదా ఎక్కుతారు. బాణవర్షంలో లంకను ముంచుతారు. రామబాణాగ్నిలో రావణ కలభం మాడిపోతుంది. మలయపర్వత గుహలలో స్వేచ్ఛగా విహరించే సింహ శార్దూలాలవలె వానర భల్లూకపతులు లంకలో విహరిస్తూ రాక్షసమృగాలను కబళిస్తారు.

విచారాన్ని విడిచి ఆ సుముహూర్తం కోసం ఎదురు చూస్తూ ఉండు.

జానకి: హనుమా! ఏపుగా పెరుగుతున్న వరిచేనుకి సకాలంలో పడిన వాన చినుకుల్లా నీ మాటలు నా హృదయాన్ని ఓదారుస్తున్నాయి. నా శరీర స్పర్శ రామునికి ఎంత చల్లదనాన్నిస్తుందో అలానే నీ మాటలు ఆయనకు ఆహ్లాదం కలిగించాలి.

ఇందాక నీకు కాకాసుర వృత్తాంతం చెప్పాను. మరొకటి కూడా ఆయనకు గుర్తుచెయ్యి. పవిత్ర గోదావరీ తీరంలో విహరిస్తున్న రోజులలో ఒక సాయంవేళ చల్లగాలికి రేగిన నీటి తుంపరలతో నా నుదుట తిలకం జారింది. అప్పు డాయన అక్కడ దొరికిన మణిశిల అరగదీసి నా బుగ్గన చుక్కపెట్టారు. ఆ విషయం నేను మరచిపోలేదని చెప్పు.

మహా యోధుడవయిన నువ్వు నీ భార్యను ఎవరో అపహరిస్తే, ఆ యిల్లాలు రాక్షస నారీ జన మధ్యంలో పడరాని పాట్లు పడుతూ ఉంటే ఉదాసీనంగా ఎలా ఊరుకోగలిగావు అని అడిగానని చెప్పు.

నాకు ప్రాణప్రదమూ, నా సంపదలకు ఆధారభూతమయిన ఈ చూడామణిని చూసినప్పుడల్లా నాకు రాముని చూచినంత ఆనందం కలుగుతుంది. అటువంటి దానిని ఆనవాలుగా ఇచ్చానని చెప్పు. ఈ లోకంలో ఈ క్రూరులు పెట్టే బాధలూ, ఆడే పరుషవాక్కులూ, ఆయన కోసమే భరిస్తున్నానని చెప్పు. నెలరోజులలోగా రాకపోతే నేను బ్రతకనని గట్టిగా చెప్పు.

హనుమ: తల్లీ! నీకంటె విరహబాధ ఎక్కువగా ఉందాయనకు. నేను వెళ్ళడం తడవు వారందరూ లంకకు వస్తారు. రాక్షస సంహారం సాగుతుంది, నిన్ను అయోధ్యకు తీసుకు వెడతాము. రామభద్రునికి యింకేమయినా చెప్పవలసినవి ఉన్నాయా?

జానకి: అక్కడి వారందరి యోగక్షేమాలూ అడిగానని చెప్పు. నువ్వే వారి నిక్కడికి తీసుకురాగలవని నమ్ముతున్నాను. నన్ను చూశావు గదా! ఇక్కడి వ్యవహారం తెలిసింది కదా! ఇంకేం చెప్పాలి. వెళ్ళిరా! నీకు శ్రేయస్సు కలుగు గాక!

ఆ మాటలు విని హనుమంతుడు చేతులు జోడించి సెలవు తీసుకుని, వచ్చినపని అయినట్లే, ఆలోచిస్తే కొంచెం మిగిలినట్లు కనిపిస్తోంది.... అనుకుంటూ శరీరాన్ని పెంచి ఉత్తరదిశగా తిరిగాడు.

ఇది దూతకార్యం.

న సామ రక్షస్సు గుణాయకల్పతే
న దాన మర్థోపచితేషు యుజ్యతే
న భేద సాధ్యా బలదర్పితా జనాః
పరాక్రమస్త్వేవ మమేహరోచతే॥

ధీమంతుడయిన హనుమంతుడు అనంతర కర్తవ్యాన్ని గురించి ఆలోచించాడు. తామస ప్రవృత్తి గల రాక్షసులు సామమార్గాన లొంగిరారు. సిరిసంపదలతో మునిగి ఉన్న వీరిని దానంతో దారికి తీసుకురాలేం. పరాక్రమ సంపన్నులయిన వీరి బలగర్వం భేదోపాయానికి లొంగదు. ఇక మిగిలింది దండనీతి పరాక్రమ ప్రదర్శనమే.

అందుచేత వీరిలో కొందరిని యమసదనం చేరిస్తే అప్పుడు వీరికి మన సంగతి తెలిసి దారికి రావచ్చు.

ఇక్కడ మరో విషయం కూడా ఉంది. దూతకృత్యానికి వచ్చినవాడు కార్యసాధనలో పూర్వాపరాలు బాగా యోచించుకోవాలి. తొందరపడి చిన్న చిన్న పనులకు సాహసించేవాడు కార్యసాధకుడు కాబోడు. వెనక ముందులు బాగా యోచించి ముందుకు సాగాలి.

లంకా నగరంలో ఉన్న విశేషాలన్నీ వివరంగా గ్రహించి తిరిగి వెడితే మా ప్రభువు సుగ్రీవుడు సంతోషిస్తాడు.

ఎక్కువ శ్రమపడకుండా కొందరు రాక్షసయోధులతో పోరు సాగించి నా పరాక్రమాన్ని చూపిస్తే రావణుడికి మన శక్తి తెలియవచ్చు. రావణుని మంత్రాంగం, వాని సేనాబలం, వారి శక్తియుక్తులు తెలుసుకోకుండా వెడితే ప్రయోజనం లేదు. ఇవన్నీ తెలియాలంటే ఒక్కటే దారి కనిపిస్తోంది.

నయన పర్వంగా ఉండి దేవేంద్రుని నందన వనాన్ని పరిహసించే ఈ అశోకవనాన్ని ధ్వంసం చేస్తాను. అంతతో రావణుడు అగ్రహోదగ్రుడై చతురంగ బలాలతో తన సైన్యాన్ని పంపుతాడు. వాడు పంపిన యోధు లందరినీ ప్రచండ విక్రమంతో నేను పరలోకానికి పంపిస్తాను, అని నిశ్చయించుకుని, చెట్ల కొమ్మలు విరుగకొట్టాడు. సరోవరాల గట్లు తెగగొట్టాడు.

మహావృక్షాలు నేల కూలుతూంటే శుక పిక సంతతి ఆర్తనాదాలు చేశాయి. రెండు క్షణాలలో వనంలోని లతానికుంజాలు, ఫల పుష్ప భరితమయిన వృక్షాలు నేల కూలాయి.

లంకేశ్వరుడయిన రావణునికి నిరంతరం సంతోషం కలిగించే అశోకవనం శోకవనంగా మారింది. ఆ విధంగా వాని హృదయాన్ని క్షోభింప జేసి, ఆ వార్త అందగానే వాడు పంపే మహాయోధులతో పోరు సాగించడానికి సన్నద్ధుడయాడు ధీ సంపన్నుడయిన హనుమంతుడు.

పక్షుల ఆర్తనాదాలు, వాని వెంట పెటపెటలాడుతూ నేల కూలుతున్న ధ్వనులు లంకా నగరవాసులను భయగ్రస్తులను చేశాయి. అప్పుడు నిద్రలేచిన వారందరూ ఎన్నో అపశకునాలను చూశారు.

అశోకవనంలో వున్న రాక్షస స్త్రీలు తమ చుట్టూ వున్న తీగలు, కొమ్మలు, మొక్కలు, చెట్లు నేల కూలడం, ఎదురుగా పర్వతాకారంతో ఒక మహా

---

రాజ్యలక్ష్మి ఫౌండేషన్ ప్రచురణ.
మద్రాసు.


Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam

**R.K. VIDEO DUB INC.**

60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377

CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)

IN N.Y. STATE, CALL

(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757

IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181

Ask for Rita or John

IN FLORIDA, CALL (305) 372-9443



V R D  S Y S T E M S

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

వానరాన్ని చూచి భయకంపితులై కొంతసేపటికి తేరు కొని:

ఎవరీ వానరుడు! ఎందుకోసం; ఎవరికోసం; ఎక్కడనుంచి, ఎలా వచ్చా డిక్కడికి! అనుకుంటూ:

సీతా! వీడెవరు! నిజం చెప్పు! వీడెవరు! వీడితో ఏం మాట్లాడావు?

జానకి: వాడెవడో, ఎందుకు వచ్చాడో నాకేం తెలుసు! పాము పడక పాముకే తెలుస్తుంది. మీ రాక్షస మాయలు మీకే తెలియాలి. వాడిని చూస్తుంటే నాకూ భయంగానే ఉంది. కామరూపధారి అయిన రాక్షసు డెవడో ఇలా వచ్చినట్టుంది.

సీతాదేవి నోట ఆ మాట విన్న రాక్షసస్త్రీలు కొందరు కొయ్యబారిపోయారు. కొందరు పారి పోయారు. కొందరు తమ ప్రభువుకు ఈ వార్త చెప్ప డానికి అంతఃపురానికి వెళ్ళి:

ప్రభూ! మీ మనస్సుకు ఆహ్లాదం కలిగించే అశోక వనంలో ఒక కోతి ప్రవేశించింది. అది చాలా భయం కరంగా వుంది. సీతాదేవితో ఏమేమో మాట్లాడింది. ఎవరీ కోతి? ఏమిటి మాట్లాడింది? అని ఎంత నిగ్గదీసినా ఆమె సమాధాన మివ్వటం లేదు. ప్రభూ! దేవేంద్రుడో, కుబేరుడో కాక ఆమె భర్త అయిన రాముడో పంపిన దూత అయివుంటాడు ఈ వానరుడు.

వాడు అశోకవనమంతా ధ్వంసం చేశాడు. కాని సీతాదేవి కూర్చున్న పరిసరాలనూ, చెట్టునూ, చేమనూ ముట్టుకో లేదు. ఆవిడను రక్షించడానికి వాడా పని చేశాడు.

ఈ వానరుడికి తగిన శిక్ష వేయాలి. మీరెంతో అను రాగంతో చూసుకునే సీతాదేవితో మాట్లాడిన వానరుణ్ణి శిక్షించి తీరాలి. మరణశిక్ష తప్ప మరో శిక్ష వానికి పనికిరాదు.

ఆ మాటలు విన్న రావణుడికి ఆగ్రహం పెరిగింది. వాని కన్నులు అగ్నిజ్వాలలు జిమ్ముతున్నాయి. అంత వేడిలోనూ రెండు కన్నీటి బిందువులు జారాయి. అవి మండుతున్న దీప శిఖనుండి జారిన నేతిబొట్లవలె ఉన్నాయి.

తక్షణం తనతో సమాన బలం కలిగిన కింకర గణాన్ని పిలిచి—

అశోకవనంలో వానరుణ్ణి సంహరించి రండి— అన్నాడు.

వారు బరిసెలూ, బల్లాలూ పుచ్చుకు బయలుదేరారు.

వారందరికీ పళ్ళు కోరల్లా వున్నాయి. కడుపులు కుండల్లా వున్నాయి. వారి భయంకరాకారాలు చూస్తే పై ప్రాణాలు పైనే పోతాయి. మిడుతల దండులా వచ్చి హనుమంతుని చుట్టుముట్టి సింహగర్జనలు చేస్తూ ఆయుధాలు హనుమంతునిపై విసరబోతున్నారు.

హనుమంతుడు తన తోకను పొడిగించి ఒక్క మారు నేలమీద కొట్టి జెబ్బ చరిచాడు. ఆ వాల తాడన ధ్వనికి వనంలోని పక్షులన్నీ ప్రాణాలు ఒదిలేశాయి. ఒక్కమారు రావణ కింకర గణాన్ని చూసి:

> జయ త్యతి బలో రామో
> లక్ష్మణశ్చ మహాబలః।
> రాజా జయతి సుగ్రీవో
> రాఘవేణాభి పాలితః॥
>
> దాసోఽహం కోసలేంద్రస్య
> రామస్యా క్లిష్ట కర్మణః।
> హనుమాన్ శత్రుసైన్యానాం
> నిహంతా మారుతాత్మజః॥
>
> న రావణ సహస్రం మే
> యుద్ధే ప్రతిబలం భవేత్।
> శిలాభిస్తు ప్రహరతః
> పాదపైశ్చ సహస్రశః॥
>
> అర్దయిత్వా పురీం లంకాం
> అభివాద్య చ మైథిలీం।
> సమృద్ధార్థో గమిష్యామి
> మిషతాం సర్వ రక్షసాం॥

అతిబల మహాబలు లయిన రామలక్ష్మణులకు జయ మగుగాక. రామ రక్షితుడయిన మా ప్రభువు సుగ్రీవు నకు శుభమగుగాక. అవలీలగా అద్భుత సాహసం ప్రదర్శించే కోసలాధీశుని సేవకుడ నయిన నేను శత్రు సేనాసమూహాలను చీల్చి చెండాడుతాను. మహావృక్ష లతో, బండరాళ్ళతో నేను పోరు సాగిస్తుంటే వేలాది రావణులు కూడా నా ముందు నిలబడలేరు. వాయు నందనుడ నయిన నేను ఈ నగరాన్ని ధ్వంసం చేసి జనకరాజనందనకు ప్రణామా లర్పించి మీ రందరూ చూస్తుండగా వచ్చిన పని పూర్తిచేసుకొని హాయిగా తిరిగి వెడతాను, అని సింహనాదం చేస్తుంటే ఆ మేఘ గంభీర నాదానికి రాక్షస యోధు లందరూ గిజగిజ లాడారు.

సంధ్యాకాలంలో సూర్యకిరణాలు సోకి అరుణా రుణంగా వుండే మేఘంలా వున్నా డప్పు డాయన. ఎదుట ఉన్న హనుమంతుని భయంకర రూపాన్ని చూసి గుండె చెదరినా రావణుని ఆజ్ఞకు మరింత భయ పడి వారందరూ ఆ వానరుని చుట్టుముట్టారు.

అప్పుడు తాను కూర్చున్న ద్వార తోరణం మీది ఇనుప దూలం ఒకటి ఊడలాగి దానితో వారిని గుంపులు గుంపులుగా నేలకూల్చడం మొదలుపెట్టాడు. గరు త్మంతుని కాలిగోళ్ళలో చిక్కుకుని ఊగిసలాడుతున్న నల్లత్రాచులా ఆడుతోంది ఆ దూలం. దాని తాకిడి నుంచి బయటపడిన రాక్షసులు ఒకరిద్దరు పరుగు పరు గున పోయి రావణునికి జరిగిన విషయం నివే దించారు.

కింకర గణమే పరాభూత మయిందని విని రావ ణుని కన్నులు గిర్రున తిరిగాయి. రణరంగంలో పరా జయాన్ని ఎరుగని మంత్రి కుమారుడయిన జంబు మాలిని పంపించాడు.

ఆ వ్యవధిలో హనుమంతుడు వనంలో మిగిలిన చెట్లను విరుగకొట్టి, అక్కడ ఉన్న భవనాలూ, చైత్యాలూ నేలకూల్చాడు. ఎదురుగా ఉన్న మహో న్నత భవనం మీదికి దూకాడు. గ్రీష్మభానుడిలా వెలు గుతూ, దాని పునాదులు కదలించి నేలమట్టం చేశాడు. సంతోషంతో ఒక్కమారు జెబ్బ చరిచాడు. ఆ ధ్వనికి అక్కడి కాపలా జనం మూర్ఛపోయారు.

> అస్త్ర విజ్ఞయతాం రామో
> లక్ష్మణశ్చ మహా బలః
> రాజా జయతి సుగ్రీవో
> రాఘవేణాభి పాలితః॥

అని గర్జిస్తూ అటూ యిటూ తిరుగుతున్నాడు ఆయుధపాణు లయిన ఆ భవనపాలకులు వానిని చుట్టు ముట్టారు. ఆ యోధులమధ్య హనుమంతుడు గంగా ప్రవాహమధ్యంలో మడిగుండంలా వున్నాడు. వా రందరినీ దగ్గరగా రానిచ్చి ఒక చైత్యస్తంభాన్ని తీవ్ర వేగంతో ఊదబెరికాడు. ఆ వేగ తీవ్రతకు దాని నుండి విస్ఫులింగాలు లేచాయి. ఆ నిప్పులో భవనం బూడిదయింది.

స్తంభహస్తుడయిన హనుమంతుడు వజ్రపాణి అయిన దేవేంద్రునివలె ఉన్నాడు. రెండు పాదాలూ నేలకు తాటించి గగనవీధికి లేచాడు.

ఓ రాక్షస వీరులారా! మహా బలిష్ఠులయిన మా వానర భల్లూకయోధులు భూమండలం అంతా తిరుగు తున్నారు. వారిలో కొందరు 'పది ఏనుగుల బలం కల వారు. కొందరి బలం వంద ఏనుగులకు సమానం.

( తరువాయి 27వ పేజీలో )


Century 21®

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

- Buying a home
- Selling a home
- Commercial and Investment propert
- Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*



**LAKSHMI VADAPALLI, M.D.**

ANNOUNCES THE OPENING OF HER OFFICE

For

**INTERNAL MEDICINE**

**AND**

**DIABETES**

at

1950 Highway 27
NORTH BRUNSWICK, NEW JERSEY 08902

Office Hours By Appointment
**Telephone (201) 821-0873**

# నీతి

"బాగా భారంగా వున్నావు చెల్లెల్ని పిలిపించుకోకూడదు. సాయం చేస్తుంది.' రోజూ లంచ్ అవర్‌లో అందరూ ఇదే సలహా యిస్తున్నారు సుగుణకి.

'నిజమే ఏడో నెల. ఇప్పటి నుంచీ సెలవు పెట్టేస్తే పురిటి తరవాత కొన్నాళ్ళుండడానికి వుండదు' అని ఆలోచించింది సుగుణ కూడా.

ఓ రోజు తండ్రికి ఉత్తరం రాసింది వివరంగా. పురిటికి పుట్టింటికి వెళ్ళి వారిపై యీ ఖర్చంతా వదేయడం యిష్టంలేదు సుగుణకి. తండ్రి ఎంతో కష్టం మీద పెళ్ళి చేశాడు. ఏదో టీచర్‌గా ఉద్యోగం చేస్తూంది. చీటికీ మాటికీ పుట్టింటి మీద పడకూడదన్న నిర్ణయం చేసుకుంది సుగుణ. మధ్యతరగతి భేషజాలకి స్వస్తి చెప్పి- వున్నదాంట్లో సుఖంగా ఎలా బ్రతకడమో ప్రయత్నిస్తూ కాలం గడుపుతూన్న సుగుణకి యీ గర్భం- యిష్టం లేనిదే "నీకేం. నీఅందంతగ్గిపోతుందనిపిల్లలొద్దంటున్నావు. నన్ను మగవాడు కాదనుకుంటారు" అంటూ విసుక్కోవడం ప్రారంభించాడు— సుగుణ మొగుడు. సుగుణ మొగుడు సుందరం పేరుకి తగ్గట్టు — లడ్డులా అందంగా వుంటాడు. ఎండలో పడిపోతే అలసిపోతాననుకుంటాడు. రంగు తగ్గిపోతాననుకుంటాడు. ముఖం మీద ఓ పొక్కు వచ్చినా ఆడపిల్ల కంటే ఎక్కువ బాధపడిపోతాడు.

పెళ్ళయిన కొత్తలో భర్త అందానికి మురిసిపోయిందనే చెప్పాలి సుగుణ. చామన చాయగా కళగా వుండే సుగుణకి సుందరం మన్మధుడిలాగా అనిపించాడు. అతని అడుగులకి మడుగులు వత్తడమే- తనకి ముక్తి మార్గంగా అనిపించేది. కాని యీ అందం వెనుక చాలా చౌకబారు మనస్తత్వం వుందని రానురాను గ్రహించింది సుగుణ.

"రోజూ రిక్షా ఎందుకు? కాస్త పెందరాళే బయలుదేరి పోవచ్చుగా అలాగే సాయంత్రం కబుర్లు చెప్పుకుంటూ నడిచి వచ్చేయచ్చు" అన్నాడొకరోజు. "మనిద్దరమేగా. అంత ఆదా చేయక్కరలేదు లెండి" అంది నవ్వేస్తూ

కాని సుందరం సీరియస్‌గానే అన్నాడని తరవాత గ్రహించింది. తను సంపాదించుకుంటున్నా ఖర్చు పెట్టుకోవడం అంటే అసహ్యం వేసేలా చేశాడు సుందరం. దాంతో వాడుక రిక్షా మానేసింది. పెళ్ళయి సరిగ్గా ఏడాది. తన అవసరం. అందుకే డాక్టరమ్మ సలహా ప్రకారం మాత్రలు వేసుకుంటూ తనని తను రక్షించుకుంటూ వచ్చింది సుగుణ. కాని తన పురుషత్వాన్ని శంకిస్తారన్న భర్తగోల సాధింపు- మాత్రలు మానింది. 'కావలసిన ఒకటో అరో కానీ! ఫుల్‌స్టాప్ పెడతాను' అని ధైర్యం చెప్పుకుంది.

తండ్రిని ఒప్పించి చెల్లెల్ని సాయానికి పిలిపించుకుంది రోజూ వంటలో సాయం చేస్తూ అక్కగారికి చేదోడు వాదోడుగావుంది సుగుణ చెల్లెలు. పదిహేడు అప్పుడే నిండిన సుమతి. సుమతి చలాకీగా వుంటుంది. 'బావా బావా' అంటూ సుందరాన్ని వేధిస్తూ వుంటుంది. ఇంట్లో కాస్త నవ్వుల శబ్దం వినబడుతూంది.

సుగుణకి చెల్లెలు సరదాగా వుండడం సంతోషంగా వుంది. 'ఏదో పురుడు అయేదాకా అటూ యిటూ తిరగడానికి తోడు' అని తృప్తిగా స్కూలుకి వెళ్ళి వస్తూంది.

నెలలు గడుస్తున్నాయి. సుగుణకి మరీ భారంగా అనిపిస్తూంది. కాని ఎలాగో పురిటికి ముందో వారంరోజులదాకా యిలా స్కూలుకి వెళ్ళి వస్తుంటే సరి- అని గడుపుకు వస్తూంది రోజులు.

సుమతి ఉదయం వంటచేస్తుంది. అక్కకి టిఫిన్ కట్టియిస్తూంది. బావగారికి టిఫిన్ పెట్టూంది. ఆరోజే చూసింది. భర్త మధ్యాహ్నం భోజనం తీసుకెళ్ళడంలేదని.

"ఎలాగా సుమతి ఒక్కర్తి తినాలి-వచ్చి తినిపోతున్నాను" అన్నాడు భార్య ముఖంలోకి చూస్తూ.

"మరి ఎండ?" రంగు తగ్గిపోతానేమోనని భయపడే భర్త మధ్యాహ్నం ఎండలో ఇంటికి రావడం ఆశ్చర్యంగా వుంది సుగుణకి.

"ఎండేమిటిలే- పాపం సుమతి... పని మనిషి కాదుగా" అన్నాడు.

మరేం మాట్లాడలేదు సుగుణ. ఆ రోజుతో నెలలు నిండాయనే చెప్పవచ్చు ఇక పురిటి నొప్పులు కోసం ఎదురు చూడడమే పని- అనుకుంటూ లీవు సాంక్షన్ చేయించుకుని ఇంటికి వచ్చింది.

సుమతి అక్కగారు యింట్లోనే వుంటుందని సంతోషపడ్డట్టున్నా- సుందరం బోనులో పడ్డ ఎలుకలాగా గింజుకోవడం ప్రారంభించాడు.

"ఎందుకేనా మంచిది రెండు రోజులు ముందరే ఆస్పత్రిలో చేర కూడదూ?" అడిగాడు.

"నెప్పులు యిలా రావడం అలా కనడం జరగదండీ. ప్రారంభం అయ్యాకే నా వెళ్ళొచ్చు" అంది- పేలవంగా నవ్వుతూ.

కూరొచ్చపెట్టి అక్కగారికి అన్నం పెట్టింది సుమతి. సుందరం ఆ రాత్రికి తగ్గట్టే సెలవు తీసుకున్న మర్నాడే రాత్రికి నొప్పులు ప్రారంభమయ్యాయి సుగుణకి. హుషారుగా ఆస్పత్రిలో దింపి "సుమతిని వుండమంటావా" అడిగాడు.

"అక్కర్లేదు. ఎవరేనా ఉదయం వస్తే చాలు" అంది అక్కడి నర్సు.

'ఉదయందాకా ఈ యాతనకు ముగింపు వుందా!' అనుకుని కళ్ళు మూసుకుంది సుగుణ.

భర్తా చెల్లెలు ఉత్సాహంగా నడవడం చూసింది. చెల్లెలి కాళ్ళు నేల మీద ఆనడంలేదు. ఆ వయసు అలాంటిది అనుకుంది. సుందరం కూడా కొత్త చలాకీతనంతో వుండడం సుగుణ గమనించక పోలేదు. 'తండ్రికాబోతున్నానన్న గర్వమే గాని భార్య ఎంత కష్టపడుతోందన్న సానుభూతి లేదు' అనుకుంది.

మొదటికాన్పేమో- సుగుణ చాలా కష్టపడింది. అబ్బాయి పుట్టాడు.

ఉదయాన్నే చూడవచ్చిన సుందరం గర్వంతో కాలరు ఎగరేశాడు అబ్బాయిపుట్టినందుకు. అచ్చం బావలాఅందంగా వుంటాడక్కా- అని మురిసిపోయింది సుమతి.

ఆరోరోజు యింటికి పంపేశారు. సుగుణ ఒంటరిగా వెళ్ళి ఒడిలో బిడ్డతో యింట్లో అడుగు పెట్టింది. బాలింతగా మంచంపై కూర్చునే వాతావరణంలో ఏదో తెలియని మార్పు వచ్చిందని గ్రహించింది సుగుణ. తను పడుకుందన్నప్పుడు బావామరదళ్ళు ఒకటే గుసగుసలు. మెలుకువగా వుందని తెలిసినప్పుడు బావామరదళ్ళ వేళాకోళాలు.


INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

**INDIA BAZAAR**

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

**GANESH GROCERIES**

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

*COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS*

Mail orders shipped everyday by UPS/cod

GANESH GROCERIES

ఆ రోజు ఉదయాన్నే సుమతి తలతిరిగి దోక్కోవడం చూసింది. భర్త అది చూసి-వీధిలోకి జారుకోవడం చూసింది- సుగుణ.

"సుమతీ యిలారా" అని మంచం మీద నుంచే కేక వేసింది.

"ఏం అక్కా" అంటూ సుగుణ పట్టిన చెమటలు తుడుచుకుంటూ వచ్చి దగ్గిరగా నిలబడింది. కొద్ది క్షణాలపాటు చెల్లెల్లి ముఖంలోకి తీక్షణంగా చూసింది సుగుణ.

ఆ చూపుల ముందు కళ్ళు వాల్చేసింది సుమతి.

"ఏమైంది చెప్పు?" చాలా తీక్షణంగా అడిగింది

కళ్ళ వెంట జలజల నీరు కారడం ప్రారంభం అయింది సుమతికి.

"తరవాత యిద్దరం కలిసి ఏడుద్దాం, ముందు చెప్పు...."

"అక్కా....బావ....నేను...." అంతే. సుమతి చెంప ఛెళ్ళుమంది.

"ఏమే పాపిష్ఠిదానా. నాన్నమీద భారం వేయకూడదని – నేను యిక్కడికి నిన్ను రప్పించుకున్నాను. నువ్వేం చేశావు? నేను నాన్నకి ముఖం ఎలా చూపెట్టను?" వస్తూన్న దుఃఖాన్ని ఆపుకొంటూ అడిగింది సుగుణ.

సుమతి వంచిన తల ఎత్తలేదు.

ఆ రోజంతా ఆలోచించింది సుగుణ. తండ్రికి ఏమని చెప్పాలి? దానిగతి యింకేమిటి? తన గతేమిటి? యీ పుట్టిన నలుసు గతేమిటి? ఏవేవో ఆలోచనలు. రాత్రి కూడా నిద్రపట్టలేదు సుగుణకి.

తెల్లవారి లేస్తూనే తలంటి స్నానం చేసింది సుమతిని కూడా చేయమంది. భర్తను లేపి త్వరగా స్నానం చేయమంది. సుందరానికి హడావిడి దేనికో తెలియలేదు.

"ఏమిటీ రోజు? ఏదైనా విశేషమా?" అడిగాడు భార్యని.

"విశేషమే" అంది.

దేవుని పటంముందు నిలబెట్టింది-భర్తనీ-సుమతినీ.

"ఏమిటీ పిచ్చివేషాలు?" విసుక్కున్నాడు సుందరం.

"పిచ్చివేషాలు వేసింది మీరు. ముందీ పసుపు కొమ్ము దాని మెళ్ళో కట్టండి" అంది-పసుపుతాడు అతని చేతిలో బలవంతాన పెడుతూ.

"నీకేమైనా మతి పోయిందా?" కసిరాడు.

"పోలేదు. వచ్చింది.... ఇది మీ బిడ్డకి తల్లి కాబోతోంది. దానికి పెళ్ళి కాలేదు తెలుసా?.... ఎందుకు దానితో ఆడుకున్నారు? నీకు పెళ్ళయింది. మగాడివని నిరూపించుతూ కొడుకు పుట్టాడు. యీపని ఎలా చేయగల్గావు? నాకు సాయం చేయడానికి పంపితే దాన్ని తల్లిని చేశావే మా నాన్నకేం చెప్పను? ...కట్టు. అప్పుడు చెప్తాను- నాన్నా నా మొగుడే నీ చిన్న కూతుర్ని చేసుకున్నాడని" ఆవేశంతో ఊగిపోతూంది సుగుణ.

"సుగుణా" ఏదో చెప్పబోయాడు సుందరం "షటప్. ముందా తాడు కట్టి తరువాత ఏమైనా చెప్పు" అరిచింది.

మారు మాట్లాడకుండా సుమతి మెడలో పసుపుతాడు కట్టేశాడు సుందరం.

"ఇప్పుడు చెప్తున్నా విను- ఇద్దరూ బయటికి పొండి. ఒక్కక్షణం ఇక్కడ వుండడానికి వీల్లేదు" గద్దించింది.

"అక్కా...."

"అలాపిలవకు చెల్లెల్నైనా సరే-పవిత్రంగా వుంచుకోవలసిన గతి నాకు పట్టలేదు. మీ బ్రతుకు మీరు బ్రతకండి. నా బ్రతుకు నేను బ్రతుకుతాను" అంది.

"సుగుణా క్షమించు. పొరపాటే.కాని ఇద్దర్నీ...."

"ఏడిశావు! ఇద్దర్నేం కర్మ-పదిమంది నేనా ఏలుతావు-నీతిలేనివాడివి నువ్వు. కాని నాకు నీతి వుంది. బాధ్యతలు గుర్తించగల మనసుంది..వెళ్లు- పెళ్ళాన్ని-సంపాదించి-పోషించు. అదీ చూస్తాను......వెళ్ళు. సుమతీ- పెట్టె సర్దుకో."

"సుగుణా. యిలా వున్నపళంగా ఎక్కడికి తీసుకు వెళ్ళను?"

"నీ యిష్టం వచ్చిన చోటికి తీసుకెళ్ళు. నేను అద్దెయిస్తున్న ఈ యింట్లో వుండడానికి వీల్లేదు."

"మీ నాన్న....

"ఆయనకి నే చెప్తాను. నేనే ఈ పెళ్ళి చేశానని."

"ఆయన ఒప్పుకుంటే .... నువ్వూ.... నేనూ...." నసిగాడు.

"ఛస్తే నీతో కాపురం చేయను. నీకు అందమైన ముఖం వుందేగాని అందమైన మనసు లేదు నైతికవిలువ లేని నీ అందం నా కసహ్యంగా కనబడుతోంది...." అంటూ గబగబ వెళ్ళి తన గదిలో మంచంపై వాలిపోయింది సుగుణ. ఆమె ఏడవడం లేదు.

తండ్రికెలా చెప్పాలా అని ఆలోచిస్తోంది. పసివాడి ఏడుపు కూడా ఆమె ఆలోచనలను ఛేదించి- ఆమె గుండెని తట్టలేకపోతూంది.

—కె. రామలక్ష్మి

## సుందరకాండము

సహస్ర గజబలులు కూడా ఉన్నారు. కొందరు ఏటి ప్రవాహంలా వెళ్ళిపోతారు. మరి కొందరు ప్రచండ వాయువులా విజృంభిస్తారు. లక్షల కోట్ల సంఖ్యలో వున్న మా యోధులకు దంతాలూ, గోళ్ళు ఆయుధాలు.

వారందరినీ వెంటబెట్టుకుని మా ప్రభువు మిమ్మల్ని నాశనం చేయడానికి వస్తున్నారు. మహానుభావుడయిన రామచంద్రునితో వైరం తెచ్చుకున్న మీకు ప్రాణాలు మిగలవు. ఈ లంక నామరూపాలు లేకుండా పోతుంది. మీ రావణుడు నేలకూలుతాడు. (ఇంకా వుంది)

## సం/క్రాంతి చలి

అంతయై యింతయై మరియంత యౌచు
అనుదినంబును పెరిగి బ్రహ్మాండ మెల్ల
వింత వింతగ అల్ల త్రివిక్రమ గతి
నాక్రమించెద వెంత ద్రోహంబొ చలిరొ

2

మందిరాంతర సీమల మాటువడిన
జీవులను గూడ అలనల్ల చేడుకొందు
దుప్పటుల లోన దూరిన దొరల గూడ
బిట్టు వణకింతువౌర! నిర్వేదనట్లు.

3

ఆదికాలమునందు నీ యాట సాగె
విప్పు కలనాళ్ళ చెల్లునే నీ చలమ్ము
ఉష్ణ సాధనములు పెక్కులుదయమయ్యె
ధనిక జనముల మేనులు తాకగలవె?

4

ఎల్లవారల ఋణదాత యెట్లొ యట్లు
ఊహూహూ యని వణకించు నూహసరియె
మానరంబైన యీ పుష్యమాన రాత్రి
నిన్ను చలిక్రమ్మనేమొ గణించినావె?

5

పుట్టుయోగులవలె నొక్క చెట్టుక్రింద
ఆలుబిడ్డల గూడి దినాలు నెట్టు
బడుగువారల బ్రతుకు నీ పాలబడియె
సంతసింపుము! ఘనసార చలిరొ! పులిరొ!

—శనగవ నరసింహస్వామి

తెలుసుకొనండి చూద్దాం!

"విజయనగరము"




**Dama Venkaiah**
140-14 Laburnum Ave.
Flushing, NY 11355
718/762-7173
718/961-3654

TAXES, INSURANCE AND PENSION SERVICES

SEMINARS on Taxes and Pension Matters in each area.

CALL FOR CONVENIENT LOCATIONS

Northwestern Mutual Life®
The Quiet Company.® Where actions speak louder than words.

If you have missed opening KEOGH PLAN for 1987, you still have time till APRIL 15 for deductions

ACT IMMEDIATELY.

In New Jersey call (201) 463-0876

మనం పనిమనిషికి అంట్లు తోమడానికి చింతపండు వేశామనుకోండి అది 'థాంక్యూ' అని మనకు 'థాంక్స్' చెప్పదు. వెనకటికి ఓ టవున్సు కుర్రాడు పల్లెటూర్లో ఎవరింటికో వెళ్ళి మంచినీళ్ళు అడిగాడ్ట. ఆ ఇంటావిడ కంచు గ్లాసుతో నీళ్ళిచ్చిందిట - ఆ నీళ్ళు తాగి గ్లాసు చేతికివ్వబోతుంటే 'అక్కడ పెట్టు' అందిట. ఆ కుర్రాడు టవున్సు ఫక్కీలో మంచినీళ్ళకు 'థాంక్స్' చెప్పాడ్ట. ఎవడికిరా థాంక్స్ - నీయబ్బకు థాంక్స్, నీయమ్మకు థాంక్స్, నీ అక్కకు థాంక్స్' అని కోప్పడిందిట. ఈ స్టోరీ కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు క్లాసులో చెప్పారని మావారు చెప్పారోసారి. ఆడవాళ్ళు తమలో తాము 'బావున్నారా' అని కులాసాగా పరామర్శించుగుంటారు కాని 'థాంక్యూ-థాంక్యూ' అని ఇంగ్లీషువాళ్ళలా దొంగ దండాలందించుకోరు. అయితే నమస్కారాలు మగాళ్ళకే గాని ఆడవాళ్ళకు లేవు పూర్వం మన కల్చర్లో. దొంగ దండాలనేవి కూడా మగవాళ్ళకే - థాంక్సు లెల్లాగైతే లేవో, 'ఎక్స్క్యూజ్ మీ'లు కూడా మనకు లేవు. క్షమించాలి, క్షమించాలి అని దొంగ మర్యాదలు, అతి వినయాలు నటించడం మనవాళ్ళొప్పు కోలేదు.

అపరిచితుల్ని ఏదైనా అడిగి తెలుసుకోవాలంటే ముందు మన అజ్ఞానానికి మనం క్షమాపణ చెప్పకుంటున్నట్లు 'ఎక్స్క్యూజ్ మీ' అని అనితీరాల్సిందే. మనం ఎవరి కాలేనా తొక్కేశామనుకోండి, లేకపోతే మనవల్ల ఎవరికేనా చిన్న యిబ్బంది కాని, మనవల్ల అనుకోని పొరపాటు కాని జరిగిందనుకోండి (కాఫీ కప్పు తొణకడం కాని, డేష్ ఇవ్వడం కాని, సమ్తింగ్ రాంగ్ జరిగితే) 'సారీ' చెప్తాం కదా! ఈ సారీలు కూడా మన శారీలకు పనికిరావు పల్లెటూళ్ళలో. ఇవన్నీ పట్నవాసపు షోకులు, పోకిరీల క్రిందే లెక్క. అంటే మన తెలుగు ఆడవాళ్ళు దేవుడికి తప్ప మరోళ్ళకి దండం వేస్ట్

## ఇల్లాలి ముచ్చట్లు

చెయ్యరని మనం గ్రహించాల్సి వుంటుంది. ప్రతివాడూ మన నమస్కారార్హుడు కాడు. ప్రతిదానికి 'సారీ' అనో, 'ఎక్స్క్యూజ్ మీ' అనో ధూర్త వినయాలు పాటించనక్కర్లేదని మనవాళ్ళ తాత్పర్యం.

ఆ మధ్యన శంకరాభరణం సినిమా వచ్చాక సోమయాజులుగారి పుణ్యమా అని పాదాభివందనాల రేటు ధనాథనామని పెరిగిపోయింది. క్యాజుల్లీవు పెట్టాలన్నా, ఆఫీసర్కి పాదాభివందనాల్చెయ్యాల్సిన పరిస్థితోటి డెవలప్ అయిపోయిందిట!

శరత్ బాబు నవలలు చదివిన వాళ్ళకు పాదాభివందనాలు కొత్తకాదు. పాద ధూళి తీసుకోవడం వాళ్ళకి అలవాటు. ఆ రోజుల్లో తెలుగు కథల్నిండా, తెలుగు నవలల్నిండా పాదధూళి విస్తారం కనిపించేది. 'మీరు నేన్చేసిన ఈ చింతపండు, వుల్లిపాయల పప్పుచారు తినకపోతే మీ కాళ్ళ దగ్గర నా తలకాయ వేసి బద్దలు కొట్టుకుని చచ్చిపోతాను' అనే తెలుగు చెల్లిళ్ళు యిప్పుడిక్కడ లేరు. (మన అదృష్టం బావుండి 'అన్న'గారికెవరూ పాదధూళి నేర్పలేదు. లేప్పోతే అన్నగారి 'పాద

### పాదాభివందనాలు!

ధూళి కోసం ఆరు కోట్ల ఆంధ్రులూ బయల్దేరితే - కొంపల్మునిగిపోయేవి. అలా పాదధూళి 'అన్న' గారికి నేర్పిస్తే పాదధూళి ఆఫీసర్ గా 'సైదులు'గారు అన్నగారి పాదధూళిని జాగర్తచేసి ఆరుకోట్ల ఆంధ్రులకూ సాయిబాబా విభూతి పంచినట్లు కవర్లలో పంచి వారి జన్మ తరింపచేసుకొనేవారు. అన్నగార్ని వుద్ధరించడానికి పుట్టిన కారణజన్ములు కదా!)

మా చిన్నప్పుడు ప్రయివేటు మాస్టారికి కూడా నమస్కారం పెట్టేవాళ్ళం. అంతకు మునుపు 'గుడ్ మాళింగ్'లూ, 'గుడీవినింగ్స్', 'గుడ్ నైట్లూ' వుండేవి. ఇంగ్లీషువాళ్ళు ఎలాగూ జండా ఎత్తేశారుకదా మనకీ ఇంగ్లీషు మర్యాదలేవిటి ఏడ్చినట్టు అని - గుడ్ మాళింగ్స్‌కి గుడ్‌బై కొట్టేశాం.

అప్పుడప్పుడు మన పెద్దవాళ్ళు మన్చేత గోడకు వేలాడేసున్న ఫోటోలకు దండాలెట్టిస్తూ వుంటారు. అట్లాటి ఫోటోల్లోనివాళ్ళు టపాకట్టేసిన వాళ్ళయి వుంటారు సహజంగా. పటాలకు దండలెయ్యడం, పూలు గుచ్చడం యివన్నీ డేంజరస్ పనులే.

ఈవాళ్టి (13-11-87) పేపర్లో మన మాజీ రెవిన్యూ మంత్రి ఓ చమత్కారమైన మాటన్నారు 'అన్న'గారి గురించి. అన్నగారు ఎప్పుడెళ్ళినా వారి సమక్షంలోకి ముందు మొహంకేసి తరువాత తమ కాళ్ళకేసి చూస్తారని - అలా చూడగానే ఆ వచ్చినవారు ఎవరయినా, ఎంతవారయినా 'అన్న' గారి కాళ్ళమీద ధామ్మని పడిపోవాల్సిందేనట. అల్లా పడకపోతే వారికి వెర్రికోపం వచ్చేస్తుందట. కాళ్ళమీద పడనివాళ్ళందర్నీ లాగి పీకి తన్ని గెంటి అవతలకు పంపించేసినట్లు పంపించేస్తారట. (పూర్వం కంసుడ్ని - బంపు మామను బట్టి జంపగలమె - అని పాడేవారు పజ్యాలు) అన్నగారేవన్నా కంసుడా? కారు కారు. భార్యాసహితంగా కాళ్ళమీద పడలేదని ఆ కోపం మనసులో పెట్టుకుని కేబినెట్‌లో నెంబర్ టూ పొజిషన్నుంచి పీకి అవతల పారేశార్ట. భార్యాసమేతంగా శివయ్యగారు కాళ్ళమీద పడకపోవడం అపరాధమయితే - మిగతా హోల్ కేబినెట్ కాబినెట్టంతా స్టేట్ మంత్రులతో సహా కాళ్ళమీద పడ్డ బాపతే అయివుంటారు కదా! రామ! రామ! కాళ్ళమీద పడకపోతే వూడిపోయే మంత్రి పదవులు ఏం మంత్రి పదవులు -

చిన్నప్పుడు డ్రాయింగ్ మాస్టారు రోడ్ మీద


We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

కనపడితే - దండం పెట్టనందుకు (డ్రిల్లు మాస్టారుకు) మావార్ని గ్రవుండ్ చుట్టూ పది రవుండ్లు కొట్టమని పరిగెత్తించేర్ట - చెప్పుకుని మురిసిపోతూంటార్లెండి. 'అన్న'గారు కూడా వాళ్ళకు దండాలు పెట్టనివాళ్ళని తమ ఇంటిచుట్టూనో, తమ సినిమాహాల్ చుట్టూనో పది సార్లు పరిగెత్తమంటే తద్దోష పరిహారార్థమయ్యేది కదా! మనం అంతా 'అన్న'గారికి నమస్కారాలెడితే ఆ అన్నగారెవడికి నమస్కారాలెడతారని నాకో డవుటు - మావారన్నారుగదా అన్నగారు ఓటరు మహాశయుడికి పెడ్తారు దండం ఓసి వెర్రిదానా అని చెప్పారు. మీకు తెలుసో లేదో కన్యాశుల్కంలో ఎక్కడా పాదాభివందనా ల్లేవు. వుంటే గుడ్‌మార్నింగులుండొచ్చు గాక - సంపూర్ణానందో, కమలాపతి త్రిపాఠీగారో పాదాభివంద నాలు చెయ్యనివారిని వురిమురిమి చూసేవార్ట - ఈ తెలుగు యూనివర్సిటీవాళ్ళో, లేక తెలుగు అకాడెమీ వాళ్ళో - అన్నగారి ఎదురుగుండా వెళ్ళినా వాళ్ళు వాళ్ళకిష్టం వున్నా, లేకపోయినా అమాంతం కాళ్ళ మీద పడిపోయేలా ఏదైనా టెక్నికల్ ఇన్‌వెన్షన్ చేస్తే బావుం డేది. అప్పుడు మనం పాదాభివందనాలతోసహా ఇరవై ఒకటో శతాబ్దంలోకి వెళ్ళేవాళ్ళం ... తనలోనే దేవుడున్నాడని తెలుసుకోలేక తానే దేవుణ్ణనుకునేవానికి పాదాభివందనాలు కొట్టనివాళ్ళ వుసురు తగలదూ?

నీ పాద కమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము నితాం
తాపార భూత దయయును
తాపస మందార
నాకు దయసేయ గదే!

—పురాణం సీత

# Raja Lakshmi awards presented

MADRAS, Nov. 19.

The Raja Lakshmi Award-1987 was presented to Dr. B. Ramamurthi, neurosurgeon, by the Union Industry Minister, Mr. J. Vengala Rao at a function held at the Rani Seethai Hall here on Thursday.

The award carries Rs. 20,000 in cash and a citation and a two-week stay in the U.S. under the sponsorship of Dr. K. V. Rao and Dr. (Mrs.) Jyothi Rao of New York and the Telugu Fine Arts Society, New Jersey.

The citation described Dr. Ramamurthi as a renowned neurosurgeon with many firsts to his credit. He is the President of the Ninth International Congress of Neurological Surgery and holds membership in international and national professional associations and has held important positions in many international bodies.

The Raja Lakshmi Literary Award, was presented to Mr. Ravuri Bharadwaja by Mr. Bezwada Gopala Reddy, former Union Minister. The award carries Rs. 5,000 in cash and a citation.

The citation described Mr. Bharadwaja as a creative writer, a poet, playwright, columnist and one who is known for children's literature. He is also the recipient of the Soviet Land Award for 1987.

Speaking on the occasion, Mr. Vengala Rao said that when he was the A.P. Chief Minister, his Government gave financial help to other State Governments for the propagation and learning of Telugu by Andhras residing in these States. He was sorry to learn that the present Government in Andhra Pradesh had withdrawn such grants.

Mr. Gopala Reddy, Dr. C. V. Krishnaswamy of Stanley Hospital, Madras, Mr. D. V. Subba Rao, advocate, Mr. M. V. V. S. Murthy and Mr. J. V. Somayajulu, industrialists and Mr. Ashok Kumbhat, president, Hindustan Chamber of Commerce, offered their felicitations to the awardees.

రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు తమ 1987 వ సంవత్సరపు బహుమతి నవంబరు 19, 1987 వ తేదీ ప్రముఖ న్యూరోసర్జన్ డా. బి. రామమూర్తి గారికందజేశారు. ఈ సందర్భములో రాజాలక్ష్మి ఫౌండేషన్ డా. కే. వి. రావు - జ్యోతి రావులను, తెలుగు కళా సమితి తరఫున కార్యక్రమములో పాల్గొన్న డా. కిడాంబి రఘునాథ్‌లను సన్మానించారు. డా. బి. రామమూర్తి గారు జూలై మాసములో అమెరికా పర్యటించవచ్చును. వారిని కలుసుకొనదలచినవారు, ఉపన్యాసములను ఏర్పాటు చేయదలచుకున్నవారు, మన తె. క. స. అధ్యక్షులను గాని, డా. కే. వి. రావు (718)886-4647 గారిని గాని సంప్రదించండి.

**శ్రీ పి.వి. రమణయ్య రాజా గారి షష్టిపూర్త్యుత్సవము నవంబరు 18, 1987, మద్రాసులో పలువురు ఆహూతుల పెద్దల సమక్షములో అత్యద్భుతముగా జరిగింది. వారికి తె. క. స శుభాకాంక్షలు.**


718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

## ALI ENTERPRISES

## AUDIO VIDEO OUTLET, INC.

73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

''ఇవ్వాళైన ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్తారా లేదా? ఇవ్వాళ ఆఖరి రోజట'' అంది సీత.

''చూస్తానే. అంతా, ఆఫీసులో ఉండే పనిని బట్టి ఉంటుంది. అస్సలు ఆ సుబ్బారావు అనుకున్నాడంటే నేను ఇంటికి తొందరగవచ్చేయొచ్చు. అడిగి చూస్తాను. ఏమంటాడోమరి'' అన్నాడు రామారావు, సీత భర్త.

''ఇదిగో మళ్ళీ చెప్తున్న. వారం రోజుల నుంచి తీసుకెల్తానని ఊరిస్తున్నారు. ఇవ్వాళ రాకపోయారంటే నేను మా పుట్టింటికి వెళ్ళిపోతాను.''

''సర్లేవే నేను రావడానికే ప్రయత్నిస్తాను. అంతా సుబ్బారావు చేతుల్లో ఉందన్నానుగ.'' రామా రావు మాట్లాడటం పూర్తికాకుండానే, సీత ''బాగానే వుంది మీ వరస మాట్లాడితే ఆ సుబ్బారావు సాకు తీసుకుంటారు ...'' అంటూ రామారావును సాధించడం మొదలెట్టింది.

* * *

**- నిర్మలాదిత్య -**

సుబ్బారావు భోంచేసి భార్య తెచ్చిన కిళ్ళీ నములుతూ లుంగీ విప్పేసి, పాంటు వేసుకుని, షర్ట్ పాంటులోకి టక్ చేయడం మొదలెట్టాడు. మంచిమూడ్‌లో ఉన్నట్లు అతను వేస్తున్న ఈలనే తెలుపుతుంది.

''పారు, ఈ సాయంత్రం ప్రోగ్రామేంటి? ఎగ్జిబిషన్‌కు వెళ్దామా, ఇవ్వాళ ఆఖరి రోజట.'' అంటూ తనభార్య పార్వతినడిగాడుసుబ్బారావు.

''ఏంటండి రోజు తిరగడమే. నిన్న, మొన్న సినిమాలకెళ్ళాము. అంతకు ముందు మూడు రోజులు ఫ్రెండ్సనిఎక్కడెక్కడో తిప్పారు. ఇవ్వాళ హాయిగాఇంట్లోనే రెస్టుతీసుకుందాము'' అంది పార్వతి.

''అదేం లాభం లేదు డియర్. ఇవ్వాళ వెళ్ళాల్సిందే. నాలుగున్నర కంత ఇంట్లో ఉంటాను. రాత్రికి వంట చేయొద్దులే. ఎగ్జిబిషన్ నుంచి వస్తూ ఏదో హోటల్లోనే భోంచేద్దాం'' అన్నాడు సుబ్బారావు. ఇక ఆవిడకి సరేనని అనడానికి కూడా అవకాశం ఇవ్వకుండా గట్టిగా ఈల వేస్తూ బుగ్గమీద చిటిక వేసి, ఇంటి బయటకు వెళ్ళి స్కూటర్ స్టార్ట్ చేశాడు. స్కూటర్ మీద కూర్చొని, ఓ సిగరెట్ అంటించి, కిళ్ళీ వల్ల ఎర్రగా పండిన నోటినుంచి ఓ ముద్దు భార్యకి గాలిలో ఊది, స్కూటర్ తన ఆఫీస్ వైపుకు దౌడు తీయించాడు.

# ట్రాజడీ ఆఫ్ ఎరర్స్

రామారావు ఆఫీసులో కూర్చుని, అక్కడ ఆఫీసుకి వచ్చిన వాళ్ళనందరిని ఓసారి చూశాడు. చాలా మటుకు అందరు సమయానికి వచ్చారు. సుబ్బారావు ఇంకా రాలేదు. రామారావుకి అతనింకా రాలేదని ఆతృతగా ఉంది. అతను వస్తేగాని తన పని కాదు. పని అవ్వుతేకాని తను ఇంటికి పోలేదు. రామారావు అసంకల్పితంగా గోళ్ళు కొరుక్కోవడం మెదలెట్టాడు. సుబ్బారావుకు పని గురించి పట్టించు కోనవసరం లేదు. తీరిగ్గా కనీసం ఓ అరగంట ఆలస్యంగా వస్తాడు ఆఫీసుకు. తనేం పన్జేసుకోవాలో నిర్ణయించుకుని, దర్జాగా సిగరెట్టు త్రాగుతూ, పాన్ నములుతూ తన పని చేసుకుని సాయంత్రం మిగిలిన వాళ్ళ పనెంతవరకు వచ్చిందో ఓసారి చూసుకుని, అందరికి బై, బై చెప్పి వెళ్ళిపోతాడు. ఎంతైనా అదృష్టవంతుడు. చక్కటి జీతం, రాజా లాంటి ఉద్యోగం.

రామారావు ఆలోచనలకడ్డుతగులుతూ, సుబ్బారావు సరిగ్గ తన టైముకు, అదే ఆఫీస్ టైంతో పోలిస్తే ఓ అరగంట ఆలస్యంగా పెద్దగా ''హలో, హలో, '' అంటూ అక్కడున్న ఉద్యోగు లందరితో చాలా స్నేహంగా మాట్లాడుతు వచ్చాడు. సుబ్బారావును చూస్తూనే ఎంత



మార్పు. అందరూ అతనిని ''హలో సుబ్బారావు గారు''అంటు విష్ చేశారు. పలకరింపుగా, భయంగా, ఎంతో ఆత్మీయంగా నవ్వారు. సుబ్బారావు ప్రత్యేకతయే అది. అందరిచేత నవ్విస్తూనే పని చేయించుకోగలడు. సుబ్బారావు తన కుర్చీలో కూర్చొని సిగరెట్టు తీసి అంటించాడు. తన ముందున్న ఫైళ్ళు ఓ అరగంట చూసి, ఏదో వ్రాసేసి, ''యాదయ్య ఈ ఫైళ్ళను తీసి ... కెళ్ళు'' అంటూ ప్యూనుకు చెప్పాడు. తనతో తెచ్చుకున్న సినిమా పత్రికలను అటు తరువాత

చూడటం మొదలెట్టాడు ఇదంతా చూస్తున్న రామారావు, ఇదే మంచి సమయం, ఇప్పుడు సుబ్బారావు మంచి మూడులో ఉంటాడని, సుబ్బారావు దగ్గరికి వచ్చి, అతని ముందు నిలబడి, 'ఎక్స్‌క్యూజ్ మీ' అన్నట్టు దగ్గాడు. సుబ్బారావు రామారావును తలెత్తి చూసి ఏం కావాలన్నట్లు కను బొమ్మలెగరేసాడు.



''మీరేం అనుకోకుంటే సుబ్బారావుగారు ఓ ఫేవరు చేయాలండి.''

''చెప్పండి'' అన్నాడు సుబ్బారావు కుర్చీలో కూర్చునే.

రామారావును కుర్చీలో కూర్చోమని కూడా చెప్పలేదు. కాని, పని తనదవ్వటం మూలాన, రామారావు పెద్దగ ఫీల్ అవ్వలేదు.

''మరేం సుబ్బారావు గారు, నేను ఇవ్వాళ కొంచెం అర్జంటుగ, అదేనండి మామూలు మన ఆఫీసు టైంకి, 5.30 కంత సాయంత్రం ఇంటికి వెళ్ళ గలిగితే చాలు. వారం రోజుల నుంచి 3, 4 గంటలు ఆలస్యంగ పని చేయవలసి వస్తుంది. ఇంటికి వెళ్ళేసరికి రాత్రి 8, 9 గంట లౌతున్నది. మీరు కొంచెం అనుకుంటే నేను ఇంటికి మామూలు టైంకి వెళ్ళవచ్చును.''

సుబ్బారావు నిర్లక్ష్యంగా, అధికార దర్పంతో ''నన్నేం చేయమంటారండి. ఎవరి పన్లు వాళ్ళు చేసుకోవాలి. నా పని అయిపోతే నేను వెళ్ళిపోతాను. అలాగే మీ పని అయిపోయిన తరువాత మీరెళ్ళండి. ఎవ్వరి బాధ్యత వారికుంటుంది కదా'' అని జవాబిచ్చాడు.

''అదేనండి నేను చెప్పడం మీరనుకున్నారంటే, మిగతవాళ్ళుకూడ పని తొందరగ చేసేసి, నా పని తొందరగయ్యేటట్లు చేయగలరు. మీరంటే భయము, గౌరవము అన్ని మిగతావాళ్ళకున్నాయి. మీకు తెల్సుగి, అకౌంట్సు అన్ని క్లోజ్ చేస్తే కాని నేనింటికి వెళ్ళలేనని. మిగతా వాళ్ళు పని చేసేటట్లు చేయడం మీ వల్లనే సాధ్యం...''

''చూద్దాం లెండి'' అంటూ, ఇంకా ఏదో మాట్లాడబోతున్న రామారావును మధ్యంతరంలోనే ఆపేసి, తిరిగి ప్రముఖ సినీతార, తారాదేవి తన కుక్కకు సబ్బుకొంటానని ఏ హీరోతో లండన్ పోయిందో చదవడంలో మునిగిపోయాడు.

— రామారావు చేసేదేంలేక, తన సీటుకు వచ్చి కూర్చొని, సుబ్బారావు మిగిలిన వాళ్ళతో చెప్పి, తన పని సులభం చేయిస్తాడా లేదానని అప్పుడప్పుడు గోళ్ళు కొరుకుతూ, తన వద్ద కొచ్చిన, లెడ్జర్లు, ఫైళ్ళు చూడసాగాడు. రామారావు నోటికి గోళ్ళు మొదలు తగిలి, కొరకడానికి ఇంక గోళ్ళేమి లేవని తెలుసుకునేసరికి సాయంత్రం 4.15 అయ్యింది . సుబ్బారావు లేచి బయటకు వచ్చి స్కూటరు స్టార్టు చేసాడు. సుబ్బారావు మనస్సులో ...దు ఎగ్జిబిషన్ నుండి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు భార్యతో హోటలుకు పోవాలన్న ఆలోచన తప్పితే మరేమి లేదు.

రామారావు ఆ రోజు ఇంటికి రాత్రి 9.30కి వెళ్ళేసరికి, ఇంటి తలుపుకున్న తాళం కప్ప వెక్కిరించింది.

* * *

ఇంతకీ, సుబ్బారావు ఆ ఆఫీసులో చేసేది గుమస్తా ఉద్యోగమే. కాదంటే ఉద్యోగుల యూనియన్‌లో ఓ చిన్న లీడరు.

మరి రామారావు?

ఆ ఆఫీసు మేనేజరు.

## TELUGU JYOTHI PEN PAL CONNECTION

We are starting this column to facilitate for the youngsters to know about the people and the happenings all over the United States and India too. Once we receive the following declaration completed and duly signed, we will publish the names in Telugu Jyothi. You can write to them provided that you have also sent in the signed declaration. .. Editor

---

### DECLARATION

NAME:__________________________; BIRTH DATE:__________________________

ADDRESS:____________________________________________________

HOBBIES:____________________________________________________

I__________________________ am participating in the Telugu Jyothi Pen Pal Connection. I agree that Telugu Jyothi, TFAS or any members of the Society are not responsible for any of the outcomes that may arise because of this column.

DATE:________________ SIGNATURE:________________________

Children under 18 wishing to participate in this Pen Pal Connection must have the signature of a parent or guardian.

I understand the above conditions and do not have any objection for ________________ to participate in the Pen Pal Connection.

DATE:______________ SIGNATURE OF A PARENT OR GUARDIAN________________________

Please mail to (including a stamp): Telugu Jyothi Pen Pal Connection
c/o Anupama Kattoju, 2 Sockman Boulevard
Mahwah, NJ 07430

Good Luck.........Welcome..........Good Luck..........Welcome............ Good Luck....


IATA

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*
"మీ ప్రయాణసౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**
307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
Mr.VIVIAN
Chairman

Tel : 212-573-9016
212-370-9392
Telex : (ITT) 4941370
(answer back) SKYLINE

YOUTH FORUM

K.V.RAO.

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS (from page no. 9 )

1. Aviation is the art of flying, refers mainly to 'heavier than air' flying machines.
2. Engineers find it convinient to compare the speed of high speed airplane with the speed of sound, which is identified by a Mach number. The speed of sound is Mach 1; it is 760 mph at sea level; and it is 660mph at 35,000 ft altitude.(varies with thinness of air).
3. Wright brothers were living with making and repairing bicycles at Dayton, Ohio.
4. On Sept 9th, 1908 Oliver Wright piloted the first flight exceeding 1 hr at Ft Myer, VA.
5. The first solo transatlantic (3600 m) crossing was by Charles Lindbergh, from Roosevelt field, NY to Leborje field, France on May 20-21st, 1927. He returned to USA by ship.
6. "Around the World" record was first held by Howard Hughes in a Lockheed transport plane from New York to New York in 3 days, 19 hrs 8 mts July 10-13, 1938. Arnold Palmer reduced that time to 57:25 hrs in 1976 and then to 54 hrs in 1977 with a Boeing and a crew of 14 members. These were all with stops for fuelling, etc. Jet age has set the records at much lesser timings. Recently Voyager's "non-stop" was 216:3:44 hrs (a little over 9 days).
7. Sky-writing, first done in 1922 by an RAF captain over NY airspace with "Hello USA". Titanium chloride, a liquid, forms dense opaque cloud when exposed to air.
8. From the earliest recorded times, men have watched birds fly and tried to fly, each one trying his own method. After the discovery that hot air is thinner and goes 'up' in 1783, Joseph and Jacques Mongolfier invented the balloon and succeeded in 'going up and fly'.
9. Leonardo de Vinci conceived the idea of flying in his own way. In fact, he did design a model helicopter and a pyramid shaped parachute.
10. In 1938, PANAM started the first commercial transatlantic flights by using sea planes from New York to Marceiles, France. Round trip $ 750; first flight had only 28 passengers !.
11. Airship is much larger than Hindenberg, which is about 3 times Boeing 747s. It turned out to be ecconomically not viable and potentionally catastrophic, like Hindenberg.
12. Boeing 747 has 4 engines, while others have 3 or 2. The latter models like 767 have 3 engines, much costlier and are slightly more effcient, less noise, more ecconomic, etc.
13. Charles Kingsford Smith and crew flew from CA to Australia in 1928.
14. World's fastest plane, "Blackbird", SR-71, flies at Mach 3 at 26,000 ft plus altitudes
15. Although the concept of jet engines were conceived as early as 1930's, the first to use jet airplanes was Germany in WW II. They introduced Messerschmitt Me 262 late in WW II in 1944, by which time Allied forces crippled German airforce.
16. Flying a Bell X-1 on Oct 14, 1947, Chuck Yaeger flew faster than speed of sound at 670mph.
17. Amelia Earhart, first woman to fly transatlantic, set a transatlantic record by flying from Newfoundland to Ireland in 14 hrs 56 mts in 1928. She had a solo flight in 1932.
18. In Aug 1909, the world's top airmen gathered at Reims, France to compete for prizes at the World's forst International Aviation meet, for one week.
19. Calbraoth P Rodgers in 1911 made the first transcontinental flight across USA. He took 49 days and he crashed 15 times, but he did not give up !.
20. Boeing 767 was 60 million dollars(base price) last year; all additions cost extra !.

*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**

**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)




## ఏ రాయైతే నేం?

ఈ
స్వతంత్ర దేశంలో-
ఎదురు తిరిగి ప్రశ్నిస్తే-
గుండెల్లో నుంచి 'బుల్లెట్స్'
మౌనంగా వొదిగి సహిస్తే-
తలలో నుంచి 'బడ్జెట్స్'

-ఏనుగు కిశోర్ బాబు'

# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

ప్రత్యేకతగల్వ, సౌఖ్యమైన
కాంచీపురపు సిల్కు చీరెలు కాంచీపురపు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

## SALE SALE SALE

**Diwali Sale - Oct. 2nd – 28th at**

**SAPNA SAREES & APPLIANCES**

116 East 28TH Street (Between Park & Lexington Avenues)
New York, NY 10016 • (212) 689–6182

Open 7 Days – Mon.–Sat. 10 am – 7 pm • SUN. 1 – 7 pm

### APPLIANCES

| | |
|---|---|
| Oster Blender plastic 220V | $32.99 |
| Oster Rice Cooker 220V 5-cup | $32.99 |
| Oster Hair Dryer 110/220V | $11.99 |
| Electric Stove Single 220V | $14.99 |
| Coffee Grinder 110V Regal | $11.99 |
| Hand Mixer HB, Sunbeam 110V | $11.99 |
| Food Processor 220V Sunbeam | $39.99 |
| Sunbeam Iron 220V | $19.99 |

### MISCELLANEOUS ITEMS

| | |
|---|---|
| Blood Pressure Unit LCD | $29.99 |
| Blood Pressure Unit (Manual) | $13.99 |
| Thermometer Digital | $5.99 |
| Gas Lighter | $2.99 |
| Plastic Playing Cards 2-pack | $2.99 |
| Parker Ball Pen doz. | $15.99 |
| Alarm Clock Radio 110/220V Battery back-up | $14.99 |
| VHS Tape T-120 (Sony, Panasonic, JVC) | $3.49 |
| VHS Head Cleaner Wet | $9.99 |
| Sony HF 60 Each | .69¢ |
| Nail Clipper | .50¢ |
| Film Kodak 100 – 24 Exp. | $2.25 |
| Film Kodak 110 – 24 Exp. | $2.25 |
| Wilkinson Blade | $4.49 |

### SAREES, SUITINGS

| | |
|---|---|
| China Silk Plain Best Quality | $9.99 |
| China Silk Print | $12.50 |
| High Count Chiffon Print | $17.50 |
| Royal Diamond Silk Paloo | $20.00 |
| Window Palace Dobby Paloo | $35.00 |
| Gold High Count Chiffon Paloo | $35.00 |
| Computer Silk | $25.00 |
| Reshme Patli Paloo w/blouse piece | $35.00 |
| Shirtings – Poly or Cotton | $2.50/Yd |
| Men's Suitings 100% Poly | $4.50/Yd |
| Salwar/Kamez/Dupetta (3 pc. material) | $15–$30 |
| Salwar/Kamez/Dupetta Material | $1.99/Yd |
| Petticoats | $5.00 |

**Call 689–6182**

**for our best sale prices on**

- ☆ Cameras
- ☆ VCR's
- ☆ TV's
- ☆ Watches
- ☆ Stereos
- ☆ Microwave Owens
- ☆ Camcorders
- ☆ Telephones
- ☆ Luggages
- ☆ Cosmetics

**+ many many more items!**

★ ★ **116 East 28TH Street** ★ ★

**(Between Park & Lexington Avenues)**

**New York, NY 10016**

**Tel: (212) 689–6182**

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

**KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES**

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

*Sam and Raj*

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service